నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ

గురువారం | ఆగస్టు 29,2024 | www.navatelangana.com

నీడనిచ్చే చెట్లు ఎండిపోతున్నాయి



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గ్రామపంచాయతీలకు పంపిణీ చేయాల్సిన నీడనిచ్చే 1400 చెట్లు వచ్చి ఆరు రోజులు గడుస్తున్నా పంపిణీకి నోచుకోలేదు. గ్రామాలలో రోడ్డుకు ఇరువైపులా నాటాల్సిన చెట్లు ఓవైపు మండుతున్న ఎండలకు ఎండిపోతున్నాయి. ఎప్పుడో పూర్తి చేయాల్సిన పంపిణీ నేటికీ కాలేదు.

శ్రీనిధి రణాలు బకాయిలు లేకుండా చూడాలి

- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్‌రెడ్డి

నవ తెలంగాణ,-మిర్యాలగూడ రూరల్



మండలంలో బ్యాంక్ లింకేజీ శ్రీనిధి ఋణాలు బకాయిలు లేకుండా చూడాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సమాఖ్య సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ఉన్న అన్ని సంఘాలు ఎ-గ్రేడ్‌లో ఉండాలని, శ్రీనిధి బకాయిలను వందశాతం రికవరి చేయాలన్నారు. అనంతరం గంజాయి నిర్మూలనపై ర్యాలి నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరిశర్మ, మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, ఏపీఎం కృష్ణమూర్తి, రూన్సీ, సీసీలు వినీల, హైమావతి, నాగేంద్రమ్మ, పిచ్చమ్మ, రాజేష్, అన్నపూర్ణ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

- కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రభుత్వాస్పత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆయన మిర్యాలగూడ ఏరియాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆస్పత్రిలోని ఓపీ, చిన్నపిల్లల విభాగం, కంటి విభాగం, ల్యాబ్ ,కాన్పుల గది, మహిళ, పురుష వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, డయాలసిస్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో, శానిటరీ, సెక్యూరిటీ సిబ్బందితో మాట్లాడారు. ఆస్పత్రి ఎప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, సెక్యూరిటీ సైతం అప్రమత్తంగా ఉండాలని, ఆస్పత్రికి వచ్చిన రోగులు, వారి బంధువులతో సౌమ్యంగా మాట్లాడడమే కాకుండా, మంచి ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. ఎవరైనా డబ్బులను అడిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. డాక్టర్లు, సిబ్బంది డ్యూటీ సమయంలో ఆస్పత్రిలోనే ఉండాలని, లేనట్లయితే చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఏరియాస్పత్రిలో అవసరమైన డాక్టర్లు,సిబ్బంది ,మందులు, సౌకర్యాలు. అన్ని ఉన్నాయన్నారు. శానిటేషన్ సిబ్బంది పని చేసిన తర్వాత తప్పనిసరిగా ధ్రువపత్రం సమర్పించాలని, అదేవిధంగా రోగులకు ఇచ్చే భోజనం నాణ్యతగా ఉండాలని ఆదేశించారు. ఆస్పత్రిలో క్యాటరాక్ట్ ఆపరేషన్ల సంఖ్యను 78 నుండి పెంచాలని ఆదేశించారు. ఓపి రిజిస్టర్ పరిశీలించి ఎలాంటి జబ్బులు ఉన్నవారు ఆసుపత్రికి వస్తున్నారని? ఏ ప్రాంతం నుండి జ్వరానికి సంబంధించిన కేసులు వస్తున్నాయని? అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్ పరీక్ష ఫలితాలు ఎలా వస్తున్నాయని? ఎట్టి పరిస్థితులలో టెస్టింగ్ ఫలితాలు తప్పు రాకూడదని ల్యాబ్ నిర్వాహకులను ఆదేశించారు.అలాగే వారితో ముఖాముఖి మాట్లాడారు. శానిటరీ వర్కర్లతో మాట్లాడుతూ రోజుకు మూడుసార్లు వార్డులను శుభ్రంగా తుడవాలని ఆదేశించారు. ఒకవేళ ఎవరైనా సరిగా పనిచేయనట్లైతే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 18004251442 కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరిపైనైనా ఫిర్యాదులు వచ్చినట్లైతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. ప్రసవం కోసం ఆస్పత్రికి వచ్చి ప్రసవించిన బాలింతతో మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టిందని ఎవరు బాధపడవద్దని, ఆడపిల్లలు ఏ రంగంలోనూ తీసిపోరని, సంతోషంగా ఉండాలని అన్నారు. ప్రమాదంలో కాలు విరిగి రాడ్డు వేసిన త్రిపురారం మండలం కంప సాగర్‌కు చెందిన లిఖిత్ రాడ్ తీసేందుకు ఆధార్ కార్డు లేదని తెలుపగా, తక్షణమే రేషన్ కార్డులో అతని పేరు నమోదు చేసి పంపించాలని పక్కనే ఉన్న ఆర్డీవో శ్రీనివాసరావును ఆదేశించారు. డ్యూటీ డాక్టర్లు ఆస్పత్రిలో చేరిన ప్రతి రోగితో మాట్లాడి వారి చికిత్స వివరాలను అడిగి కనుక్కోవాలన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డయాలసిస్ విభాగాన్ని మొదటి ఫ్లోర్ నుండి కిందికి మార్చాలని కోరారు. నిర్మాణంలో ఉన్న నూతన ఆస్పత్రి భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు.

అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్ చాంబర్లో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ ,డాక్టర్లు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా డెంగ్యూ, చికెన్ గునియా వంటి వాటిపై అప్రమత్తంగా ఉండేలా ఆదేశాలు జారీ చేసిందని, గ్రామస్థాయిలో ఆశ కార్యకర్త మొదలుకొని జిల్లా స్థాయిలో జీజీహెచ్ వరకు అన్ని ఆసుపత్రులలో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త ,చర్యలతో పాటు, ఎవరైనా వ్యాధుల బారిన పడితే తక్షణ వైద్య చికిత్సలు అందిస్తూ న్నామనిస్తున్నామని తెలిపారు. మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో గత వారంతో పోలిస్తే ఈ వారం జ్వరం కేసులు తగ్గాయని, గతవారం జిల్లా వ్యాప్తంగా జ్వర సర్వే నిర్వహిస్తే 2200 మంది జ్వరంతో బాధపడుతున్నట్లు రిపోర్టులు వచ్చాయని, ఈ వారంలో వారందరికీ.మందులు, పరీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రాంతంలో క్రమంగా తగ్గుతున్నాయని, ప్రతి ఒక్కరు పైసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు ఏరియా ఆసుపత్రి సూపరెంటెంట్ శ్రీనివాస్ సమరథ్, తాసిల్దార్ హరిబాబు మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ పాల్గొన్నారు.

విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ...

విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాడాలి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ క్లాక్ టవర్



నాటి విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతోపాటు విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేస్తూ ఉద్యమాలను ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకార్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారంస్థానిక దొడ్డికొమరయ్య భవనంలో బషీర్ బాగ్ విద్యుత్ పోరాటంలో నేలకొరిగిన బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ 24వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలనీ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీలు చేపట్టిన చలో అసెంబ్లీకి శాంతియుతంగా ప్రదర్శనగా వెళ్లుతున్న ప్రజలపై కాల్పులు జరపడంతో ముగ్గురు అమరులయ్యారన్నారు. ఆనేక మందికి తుపాకి తుటాల గాయాలయ్యాయని గుర్తు చేశారు. రాష్ట్రాల పరిధిలో ఉన్న విద్యుత్‌ను కేంద్రం పరిధిలోకి తీసుకోవడం దారుణం అన్నారు. కేంద్రంలోకి విద్యుత్‌ను తీసుకున్న తర్వాత విద్యుత్ సంస్కరణలు తీసుకవచ్చి వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని, స్మార్ట్ మీటర్లు పెట్టాలని రాష్ట్రాలపై కేంద్రం వత్తిడి చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. క్రమంగా కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పాలని చూస్తోందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేసిన వాగ్దానం మేరకు ఉచిత విద్యుత్ ఇచ్చి, కేంద్ర ప్రభుత్వం పెట్టె వత్తిడులకు లొంగకుండా వ్యవసాయ రంగానికి ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు పాలడుగు నాగార్జున, సిహెచ్ లక్ష్మినారాయణ, పామనగుండ్ల అచ్చాలు, పి నర్సిరెడ్డి, ఎండి సలీం, .నారాయణరెడ్డి, శంకర్, గిరి, పుష్పలత పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల పెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షులు ఎండి.సలీం



నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

మున్సిపల్ కార్మికులకు పెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎండి. సలీం డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ మున్సిపల్ కార్యాలయం ఎదుట తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేసి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ నల్లగొండ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికులకు రావలసిన 11వ పి ఆర్ సి పెండింగ్ ఏరియర్స్ ఇవ్వాలని అనేకమార్లు విజ్ఞప్తి చేసిన ఫలితంగా దశలవారీగా ఇస్తామని హామీ ఇచ్చి రెండు విడతలుగా ఇచ్చి ఆపివేశారని తెలిపారు. తక్షణమే ఏరియర్స్ ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్మికులకు బట్టలు, చెప్పులు, సబ్బులు, నూనెలు, గ్లౌజులు ,టవల్ లు, రైన్ కోట్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.పట్టణంలో కౌన్సిలర్లు వాళ్ళ బంధువులు కూడా కార్మికులను బూతులు తిడుతూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. విషయాలపై కమిషనర్ కు అనేక మార్లు నోటీస్ లు, మౌఖికంకంగా,తెలియపరిచినప్పటి ఎటువంటి చర్యలు లేవని ప్రజాప్రతినిధుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఆ యూనియన్ పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, కోశాధికారి పాలడుగు వెంకటేశం, కత్తుల కృష్ణవేణి, తీగల ఎల్లమ్మ పాండు, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు చెందిన యలగందుల పార్వతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ .లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్రంలో వివోఏలుగా పనిచేస్తున్న అందరిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని అప్పటివరకు 26 వేల కనీస వేతనం అమలు చేయాలని తెలంగాణ ఐకేపీ వీవో ఏల ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు, , సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్. లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డీఆర్‌డీఏ పీడీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.అనంతరం ఏపీడికి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళ సాధికారత కోసం ప్రభుత్వ పథకాల అమలు కోసం శ్రమిస్తున్న ఐకెపి వివోఏలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హత కలిగిన వివో ఏ లను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, సెర్ప్ ద్వారా గుర్తింపు కార్డులు, యూనిఫామ్, 10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలుముల దుర్గయ్య పొడిచేటి సులోచన మాట్లాడుతూ వివో ఏలు ఎంత కష్టపడి పనిచేసిన టార్గెట్ల పేరుతో సీసీలు, ఏపీఎంలు వేధిస్తున్నారని, వివో ఏలకు సంబంధం లేని ఆన్లైన్ పనులు చేపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ కారణాల చేత తొలగించిన వివో లందరినీ వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు యం. మంగమ్మ, కల్లూరి రేణుక, పద్మ, నాగమణి, బద్రి, సైదులు,సిఐటియు నాయకులు వెంకన్న యూనియన్ నాయకులు లలిత, వి. పద్మ, పి. లలిత, యాదయ్య పాల్గొన్నారు.

సంగం డెయిరీ వద్ద రైతుల ఆందోళన

- తమ డబ్బులు చెల్లించి ప్రారంభించాలని డిమాండ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లో ఉన్న సంగం డెయిరీ వద్ద బుధవారం రైతులు ఆందోళన చేశారు.. శ్రీనివాస్‌నగర్ గ్రామంలోగతంలో ఉన్న వీటీ డెయిరీ యాజమాన్యం బ్యాంకులు ఇచ్చిన రుణం తీర్చకపోవడంతో ఎస్‌బీఐ బ్యాంకు వేలం వేయడంతో సంగం డెయిరీ కొనుగోలు చేశారు. దీంతో బుధవారం డెయిరీ ప్రారంభించారు. బుధవారం శ్రీనివాస్‌నగర్ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని రైతులు డెయిరీలో తాము పెట్టుబడులు పెట్టడమే కాకుండా పాలు పోయడం జరిగిందని ఈ డబ్బులను వీటీ డెయిరీ వారు ఇవ్వలేకపోయారని సంగం డెయిరీ వారు రైతులకు ఇవ్వాల్సిన బకాయిలను మొత్తం చెల్లించిన తరువాతనే డెయిరీ నడపాలని డిమాండ్ చేశారు. వీటీ డెయిరీ యజమానులు వెంకటేశ్వర్‌రావు, సత్యనారాయణలు మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం వీటీ డెయిరీ యూనిట్‌తోపాటు ఉన్న భూముల విలువ రూ. 25కోట్ల వరకు ఉంటుందని, బ్యాంకు వారు తమకు సమాచారం అందించకుండానే సంగం డెయిరీ వారితో కుమ్మక్కై రూ. 11.50కోట్లకే వేలంలో అప్పగించారని ఆరోపించారు. వేలం వేస్తున్న విషయం తమకు చెప్పకుండానే అన్యాయం చేశారని, ఈ విషయంపై హైకోర్టులో కేసు కూడా నడుస్తుందన్నారు. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం డబ్బులు చెల్లించడంతోపాటు రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు కూడా ఇచ్చిన తరువాతనే డెయిరీని నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన పాల రైతులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతుల నమోదు ప్రక్రియ షురూ

- మొదటి దఫా మండలంలో 1412
- బ్యాంకు లిస్టులో పేరు గల్లంతైన మా సంగతేంటి? రైతుల ఆవేదన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతుల రెండు లక్షల రుణమాఫీలో ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మండల వ్యవసాయ అధికారికి మండల నోడల్ అధికారిగా బాధ్యతలు ఇచ్చి ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించింది. మండల వ్యాప్తంగా ఉన్న తొమ్మిది బ్యాంకుల్లో 1412 మంది రైతులను మొదటి దఫగా గుర్తించారు. కుటుంబ సభ్యుల రేషన్ కార్డు సర్వే మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో బుధవారం ప్రారంభమైంది. మొదటి రోజు మండల వ్యవసాయ అధికారి వెంకన్న, విస్తరణ అధకారి సిహెచ్ శిరీష 22 మంది రైతుల వివరాలను ఆన్‌లైన్లో పొందుపరిచారు.

మొదటి దఫా మండలంలో 1412

మండల వ్యాప్తంగా ఉన్న తొమ్మిది బ్యాంకులలో వివిధ కారణాలవల్ల రుణమాఫీ కానీ లబ్ధిదారుల జాబితను మొదటి దఫగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. అందులో భాగంగా. ఏపీజీవీబీ అక్కనపల్లి 182 ఏపీజీవీబీ అమ్మనబోలు 244, ఏపీజీవీబీ నార్కట్‌పల్లి 336, కెనరా బ్యాంకు నార్కట్‌పల్లి 109, ఇండియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నార్కట్‌పల్లి 162, ఇండియన్ బ్యాంకు ఎల్లారెడ్డిగూడెం 6 8, ఎస్‌బీఐ ఎల్లారెడ్డిగూడ 237, ఐడీబీఐ చెరువుగట్టు 13, బ్యాంక్ ఆఫ్ బరోడా నార్కట్‌పల్లి 61, మంది రైతులు ఉన్నట్లు జాబితా విడుదల చేశారు.

బ్యాంకు లిస్టులో పేరు గల్లంతైన మా సంగతి ఏంటి?

రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి మూడు దఫలుగా పూర్తయినప్పటికీ కెనరా బ్యాంకు, ఇండియన్ బ్యాంకులో రైతు ఖాతా తీసుకొని రుణం పొందిన రైతుల వివరాలు పూర్తిగా రుణమాఫీ జాబితాలో గల్లంతయ్యాయి. మండలంలో దాదాపుగా 600 పైగా రైతులు ఈ బ్యాంకుల్లో రుణం పొంది ఉన్నారు. వీరి వివరాలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలలో లేకపోవడంతో రైతులు ఆందోళనకు గురై బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ కార్యాల చుట్టూ, ప్రదక్షిణలు చేస్తున్నారు.

ఏం చేసుకుంటారో చేసుకోండి ..బ్యాంక్ అధికారుల సమాధానం

ముద్దం నరసింహ రైతు తొండలవాయి



రైతు రుణమాఫీ జాబితాను ఏమైనా మేం తయారు చేశామా? ఏం చేసుకుంటారో చేసుకోండి. ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి.? అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. ఇండియన్ బ్యాంకులో ఖాతా తీసుకోవడం మాకు శాపంగా మారింది.

బ్యాంకుల చుట్టూ తిరుగాల్సి వస్తుంది.

ఎండి నయీమ్ పాషా బ్రాహ్మణ వెల్లంల రైతు



వ్యవసాయం కోసం ఇండియన్ బ్యాంకులో రూ.96 వేల రుణం తీసుకున్నాను. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించడంతో రుణం మాఫీ అవుతుందని, వ్యవసాయానికి వెసులుబాటు కలుగుతుందని సంతోషించా, చివరికి ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో తమ పేరు లేకపోవడం బాధించింది. బ్యాంకుల చుట్టూ తిరగగా ఖాతాలో రుణం పొందినట్టు చూపించడం లేదు. దీంతో రుణమాఫీ కాలేదు.

కడిగిన ముత్యంలా బయటకు వచ్చిన కవిత

- మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఢిల్లీ లిక్కర్ స్కాం లోఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడం హర్షనీయమని మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఎమ్మెల్సీ కవితపై అక్రమంగా కేసులు పెట్టారని, రాజకీయ కుట్రతో ఎమ్మెల్సీ కవితను జైలుకు పంపినప్పటికి, ఆమె కడిగిన ముత్యంల బయటకు వచ్చారాని అన్నారు. కక్ష సాధింపు చర్యలో భాగంగానే ఐదు నెలలు జైలులో పెట్టడం బాధాకరమన్నారు.బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీసేందుకు బీజేపీ ,కాంగ్రెస్ కలిసి కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా న్యాయం గెలుస్తుందన్నారు .

చిన్నకాపర్తి ఉన్నత పాఠశాలలో డీఈఓ తనిఖీ



నవతెలంగాణ- చిట్యాల

మండలంలోని చిన్న కాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా విద్యా శాఖ అధికారి బొల్లారం భిక్షపతి తనిఖీ చేశారు. ప్రతి తరగతిగదికి వెళ్లి పరిశీలించారు.అదే విధంగా పదవ తరగతి విద్యార్థులతో కలిసి కూర్చోని ఉపాధ్యాయులు ఏ విధంగా బోధన చేస్తున్నారో చూశారు. విద్యార్థులకు ఎంత వరకు అర్థం అయిందో గమనించిన వెంటనే విద్యార్థులను బోధన చేసిన పాఠం పై ప్రశ్నలు అడిగారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల ను ఇంకా అభివృద్ధి చేయాలని ఉపాధ్యాయులకు సూచన చేశారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనాలను పరిశీలించారు. మెనూ ప్రకారం ఖచ్చితంగా విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు గీత , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాగర్ జలాశయానికి భారీగా పెరిగిన వరద

- 18 క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటివిడుదల
- శ్రీశైలం జలాశయం నుండి 1,94,758 క్యూసెక్కుల ఇన్ ఫ్లో

నవతెలంగాణ-నాగార్జునసాగర్



ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాలనుండి శ్రీశైలం జలాశయానికి భారీగా వరద కొనసాగుతుండటంతో జలాశయం క్రస్ట్ గేట్లు, కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 1,94,758 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ రిజర్వాయర్ కు వచ్చి చేరుతుండటంతో ఎన్ఎస్పి అధికారులు 18 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 1,45,800 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.బుధవారం ఉదయం నుండి 2గేట్ల ద్వారా కొనసాగిన నీటి విడుదల మధ్యాహ్నం నాటికి వరద ప్రవాహం పెరగటంతో 18 గేట్లను ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. దీనితో నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 590 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 312.0450 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,948 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 9330 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 8280 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 600క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుండి మొత్తం 1,94,758 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ సెలక్షన్స్ ప్రారంభం



నవతెలంగాణ - నాంపల్లి

68వ స్కూల్ ఫెడరేషన్ ఆటల పోటీల క్రీడాకారుల ఎంపిక కోసం బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాంపల్లి, ముష్టిపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, మునగాల శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో డివిజన్ స్థాయిలో నిర్వహించే ఆటల పోటీలకు మండల స్థాయి నుండి వాలీబాల్, కోకో క్రీడాంశాలలో సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాంపల్లి, పసునూరు, ముష్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా బాలికల పాఠశాల, ఆదర్శ పాఠశాలల నుండి క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి, ముష్టిపల్లి పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, ముష్టి పల్లి తెలుగు స్కూల్ అసిస్టెంట్ బి దామోదరాచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పాఠశాల గ్రంథాలయానికి ఉచితంగా పుస్తకాలు అందజేత

నవతెలంగాణ-నల్లగొండడెస్క్



మండలంలోని చినమాధారం ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి పాఠశాల గ్రంథాలయానికి ఉచితంగా బాలసాహిత్య పుస్తకాలు అందజేసినట్లు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు వి. పద్మ తెలిపారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బుచ్చిరెడ్డి రాసిన బహుమతి, బంతిపూలు వంటి పుస్తకాలతో పాటు తాను సేకరించిన దాదాపు నాలుగు వేల రూపాయలు విలువ చేసే అనేక పుస్తకాలను ఇవ్వడం అభినందనీయమన్నారు. మాజీ గ్రామ సర్పంచ్ దేప నరేందర్ రెడ్డిహాజరై మాట్లాడుతూ బుచ్చిరెడ్డి గతంలో కూడా అనేక పాఠశాలలకు పుస్తకాలు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. కథల పుస్తకాలు విద్యార్థులు చదవడం వల్ల వారి సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో దోహదపడ్తాయని, నైతిక విలువలు పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఎజాజ్, హిందురాణి, స్వర్ణలత మధు, సరిత, విజయశ్రీ, వాసు, ఉమా పాల్గొన్నారు.

చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

నవతెలంగాణ- చండూరు



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని సీజనల్ వ్యాధులు, జ్వర సంబంధ కేసులను గురించి మండల వైద్యాధికారి డాక్టర్ మాస రాజును అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్యం గురించి ఆస్పత్రికివచ్చిన రోగులను అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ సంధ్య బ్లేస్సి, సూపర్వైజర్లు ఝాన్సీ, విజయ మరియు ఆస్పత్రి సిబ్బంది లక్ష్మి, వెంకన్న ,పద్మ, రజని, సతీష్ ,తదితరులు ఉన్నారు.

అమరవీరుల ఆశయాలు సాధించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



అమరవీరుల ఆశయాలు సాధించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 2000 సంవత్సరంలో విద్యుత్ పోరాటంలో అమర వీరులైన సత్తెనపల్లి రామకృష్ణ. విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి అమరవీరుల ఫోటోకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, మన్యం లింగయ్య, సతీష్ ,వెంకన్న సైదులు, ఉపేందర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-గరిడేపల్లి

రుణమాఫీ కోసం నేడు తాసిల్దార్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్ట బోయే ధర్నాను రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని ఆ పార్టీ మండల కార్యదర్శి యస్ కె యాకూబ్ కోరారు బుధవారం మండల పరిధిలోని కట్టవారిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లడుతూ ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చెయ్యాలని కోరారు. ఎన్నికల్లో హామీ మేరకు ప్రతి ఒక్కరికి రుణ మాఫీ చేస్తామని చెప్పి రుణ మాఫీ చేయకుండ సర్వేల పేరుతొ కాలయాపన చెయ్యటం సరిఅయింది కాదు అని అన్నారు. ప్రభుత్వం తక్షణమే పునరాలోచించి ప్రతి రైతుకు రుణ మాఫీ చెయ్యాలని కోరారు అలాగే నేడు జరగబోయే ధర్నా ను రుణ మాఫీ కానీ రైతులు ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలనికోరారు ఈ కార్యక్రమంలో పటాన్ మై బల్లి మీసాల మట్టయ్య గూడపు లక్ష్మయ్య రాయిరాల శ్రీనివాస్ ప్రసాద్ కిరణ్ పాల్గొన్నారు.

సన్నాల సాగుకే రైతుల మొగ్గు

- మార్కెట్‌లో సన్నొడ్లకు పెరిగిన డిమాండ్
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సన్నాలకు పెంచిన మద్దతు ధర
- విదేశాల్లోనూ సన్నాలకు మంచి డిమాండ్
- ఈ వానాకాలం నుంచి సన్నాలకు అదనంగా రూ.500 బోనస్ ప్రకటించడం

నవతెలంగాణ-మునగాల



సన్నరకం వరి పంటలను సాగు చే సేందుకే రైతులు సై అంటున్నారు ఈ వానాకాలం లో అత్యధికంగా రైతులు సన్నాల సాగుకే మొగ్గు చూపారు. నాగార్జనసాగర్ ఆయ కట్టు పరిధిలోని వేలాది మంది రైతులు సన్న రకాల సాగుకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం. ఈ ఏడాది 2024-25కు గాను కేంద్ర ప్రభుత్వం కామన్, ఏ గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాల్‌కు 117 రూపాయల మద్దతు ధరలను పెంచింది. గత ఏడాది కామన్ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.2,183 కాగా.. ఈ ఏడాది పెరిగిన మద్దతు ధరతో రూ.2,300 అయింది. ఏ గ్రేడ్ ధాన్యానికి గత ఏడాది రూ.2,203 కాగా పెంచిన రూ.117 మద్దతు ధరతో క్వింటాల్‌కు 2,320లుగా నిర్ణయించింది. అయితే బహిరంగ మార్కెట్లో సన్న రకాలకు అధిక ధరలు పలుకుతుండటంతో రైతులు సన్నాల బాట పట్టారు.

అధిక శాతం సన్నాల సాగే

సాగర్ ఎడమ కాల్వ పరిధిలో చింట్లు వెరైటీ సాగు జోరుగుంది. ఈ సన్నరకం ధాన్యానికి కల్లాల్లోనే మంచి గిరాకి వుంటుంది. పచ్చి ధాన్యమే క్వింటాల్ రూ.28వందలు పలుకుతోంది. అంటే బస్తా వడ్లకు 2 వేల వరకు రైతుకు రేటు వస్తుంది. ఇంకా ప్రభుత్వం రాబోయో వానాకాలం నుంచి సన్న రకాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించటంతో రైతాంగం సన్న రకాల సాగుకే ఇష్టపడుతున్నారు. కావేరి.అంకూ ర్ చింటుతో పాటు చిట్టి పొట్టి రకా ల వడ్లకు మంచి డిమాండ్ పలక టం తో రైతులు ఈ వెరైటీలనే సా గు చేశారు.పంట కూడా అన్ని పం టల కంటే సుమారు 15 రోజులు ముందుగానే కోతకు వస్తుంది.వా తావరణ పరిస్థితులు అనుకూలి స్తే ఒకఎకరంలో 40నుంచి 45 బ స్తాల ధాన్యం దిగుబడులు వచ్చే అవకాశం వుంది.అన్ని రకాలుగా ఈ వెరైటీ అనుకూలంగా వుండ టంతో రైతుకు మరింత ఆశక్తి పె రిగింది.ఇంకా దేశియంగా మంచి వినియోగంలో వున్న మరో సన్న రకం సాంబ మసూరి,గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణాల వరకు ఈ బియ్యం అంటే తెలియని వా రు వుండరు.ఉమ్మడి తెలుగు రా ష్ట్రాల్లో ఈ బియ్యాన్ని తినడానికే ప్రజలు బాగా ఇష్టపడతారు.రైతు లు ఈ రకం పంటను కూడా బా గా సాగు చేస్తున్నారు.కల్లాల్లోనే పచ్చివి బస్తా1500కు పైగా ధర లభిస్తుంది.హెచ్ ఎం టి వంటి స న్న రకాలను సాగు చేసేందుకు రై తులు ఆశక్తి చూపుతున్నారు.

ఇతర దేశాలకు ఎగుమతి..

ఈ చింట్లు సన్నరకం ధాన్యం మన దేశంలోని ప్రధాన నగరాలతో పాటు అత్యధికంగా ఇతర దేశాలకు ఎగుమతులు అవుతున్నట్లు సమాచారం. ఆ దేశాల్లో ఈ సన్నరకం బియ్యానికి మంచి డిమాండ్ ఉంది. దీంతో మిల్లర్లు రైతుల నుం చి సేకరించిన సన్నరకం ధాన్యా న్ని ఆఫ్ బాయిల్డ్ చేసి మర ఆడి స్తారు.ఆ బియ్యాలు ఇతర దేశాల కు ఎగుమతులు అవుతున్నాయి. సన్నరకం బియ్యాలు ఇతర దేశా లకు ఎగుమతి అవటం వలనే మంచి ధరలు లభిస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో అత్యధికంగా రైస్ ఇండస్ట్రీ ఉండటంతో ఈ ప్రాంత రైతులు పండించిన పంటలు హాట్ కేకుల్లాగా అమ్ముడు పోతున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల కంటే అదనంగానే ధరలు రావటంతో రైతులు సన్నాల సాగు వైపు మల్లారు.



మంచి ధర వస్తోంది: నర్రా శ్రీనివాస్ రెడ్డి (ముకుందాపురం రైతు)

నాకు 10ఎకరాల మాగాణి వుంది మొత్తం భూమిలో సన్న రకాలనే సాగు చేస్తాను. ఈ ధాన్యానికి మంచి ధర వస్తుంది. పంట దిగుబడులు కూడా బాగానే వస్తున్నాయి.

రోగులకు నాణ్యమైన వైద్య సేవలు

- విష జ్వరాల దృష్ట్యా ప్రభుత్వాస్పత్రి సేవలను సద్వినియోగ చేసుకోవాలి,
- సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట



వర్షాకాలం దృష్ట్యా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం స్థానిక జనరల్ ఆసుపత్రిని పరిశీలించి వార్డు వార్డు తిరుగుతూ రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న తీరును తెలుసుకొని డాక్టర్లకు పలు సూచనలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విష జ్వరాలతో పాటు డెంగ్యూ వ్యాధికి సంబంధించిన అన్ని రకాల మందులు పరీక్షలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు వైరల్ ఫీవర్ను డెంగ్యూగా భావించి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. డెంగ్యూ వ్యాధిని ఎన్ఎస్ఓ పరీక్ష ద్వారా మాత్రమే నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. డెంగ్యూ వ్యాధికి సంబంధించిన అన్ని రకాల మందులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు బయటి చికిత్సలు చేయించుకొని ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. విష జ్వరాన్ని డెంగ్యూగా భావించరాదని ఎన్ఎస్ఓ టెస్టు అనంతరమే డెంగ్యూ గా నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అదే చెబుతుందన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మందులతో పాటు 24 గంటలు డాక్టర్స్ అందుబాటులో ఉంటారని అన్నారు. రోగులకు ఆహారంతో పాటు అన్ని రకాల వసతులను కల్పించడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యాన్ని పొందాలన్నారు. అనంతరం కలెక్టర్ ప్రతి వార్డు తిరుగుతూ ప్రతి రోగిని పలకరిస్తూ సమస్యలు తెలుసుకొని డాక్టర్లకు సూచనలు చేశారు. పేదలు వెళ్లే ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రత్యేక దృష్టి పెట్టిన కలక్టర్ వారానికి రెండుసార్లు వచ్చి రోగుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం పట్ల రోగులు ఆనందం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి ఇన్చార్జి సూపర్డెంట్ శ్రీకాంత్, జనార్దన్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లిక్కర్ స్కామ్ ఓ చెత్త కేసు

- కడిగిన ముత్యంలా బయటికి వచ్చిన కవిత
- రేవంత్ రెడ్డి మోడీకి బీటీం
- ఎమ్మెల్సీ కవిత బెయిల్ అంశం మీద కాంగ్రెస్ , బీజేపీ ల
- కామెంట్స్ పై మండిపడ్డ మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



చరిత్రల్లో సీబీఐ , ఈడీలు నమోదు చేసిన పరమ చెత్త కేసుల్లో లిక్కర్ స్కామ్ కేసని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి విమర్శించారు.ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై విడుదలైన సందర్భంగా కాంగ్రెస్ , బీజేపీ లు చేస్తున్న విమర్శలపై బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా తో మాట్లాడారు.ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై కాంగ్రెస్, బీజేపీలు నీచాతి నీచమైన సోయి లేని వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.సాక్షాత్తు సుప్రీంకోర్టు జడ్జిలని తప్పు పట్టేలా విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. తాము మొదటి నుంచి చెప్తున్నామని తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి లు కలిసి పని చేస్తున్నాయని విమర్శించారు.అసలు లిక్కర్ స్కామ్ అనేది ఒట్టి ఫాల్స్ అని అదంతా బీజేపీ కుట్ర అని దుయ్యబట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ , కేజ్రీవాల్ ని ఇబ్బందిపెట్టడానికే ఈ కేసు పెట్టారని వారిని అనగదొక్కాలని బిజెపి ఆడిన నాటకమే లిక్కర్ స్కాం అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు జడ్జిలు ప్రశ్నలు అడుగుతుంటే ఈడీ, సిబిఐ లు విలవిలలాడయని, నీళు నమిలరని ఎద్దేవా చేశారు. విచారణ సందర్భంగా ఆధారాలు లేకపోవడంతో ఈడీ, సీబీఐ న్యాయవాదులు ఇబ్బందిపడ్డారని పేర్కొన్నారు. సిబిఐ,ఈడీ లు పెట్టిన చెత్త కేసులలో లిక్కర్ స్కామ్ ఒకటి అని దుయ్యబట్టారు.నిరాధారమైన కేసని మొదటి నుండి చెబుతున్నామని, తాము ఊహించినట్లు గానే కవిత ముత్యంలా బయటకు వచ్చిందన్నారు. నోట్ల కట్టలతో పట్టపగలు దొరికి అధికారం చేలాయిస్తున్న రేవంత్ రెడ్డి కి నిరాధార కేసులో కవిత కు బెయిల్ వస్తే ఏడుపెందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి,టీ కాంగ్రెస్సే మోడీకి బీ టీమ్‌గా పని చేస్తోందని ఆరోపించారు.మోడీ దగ్గర రేవంత్ కి ఉన్న ప్రాధాన్యత కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ లకు లేదని పేర్కొన్నారు.రేవంత్ సీఎం కావడం మోడీ చాయిసే అని విమర్శించారు. ఏనాడైనా బిజెపిలో గుంపగొత్తుగా విలీనం అయ్యేది తెలంగాణ కాంగ్రెస్, రేవంత్‌రెడ్డి మాత్రమే అన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి మోడీ డైరెక్షన్లోనే పనిచేస్తున్నాడని ఏనాడైనా మోడీతో జతకట్టేది రేవంత్ రెడ్డి నే అని ధ్వజమెత్తారు.కర్ణాటకలో జరిగిన వాల్మీకి స్కామ్ లో తెలంగాణ కాంగ్రెస్ నేతల ఎకౌంట్లోకి 45 కోట్లు వచ్చాయని దానిపై మాత్రం బీజేపీ నేతలు ఎవరూ మాట్లాడక పోవడం నోరు మెదపక పోవడంతో ఇక్కడే బిజెపి కాంగ్రెస్ మ్యాచ్ ఫిక్సింగ్ అని అర్థమవుతుందన్నారు.బిజెపిలో విలీనం కావలసిన అవసరం కానీ, గత్యంతరం కానీ బి.ఆర్.యస్‌కు లేదని ఖండించారు. రాష్ట్ర, దేశ రాజకీయాల్లో చక్రం తిప్పేది కేసీఆర్ మాత్రమే నని కేసీఆర్ ను చూస్తే మోడీకి ఇప్పటికి భయమేస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ , బీజేపీలు కలిసి కేసీఆర్ పై అక్కసు వెళ్లగక్కి వారి బలహీనతలను బయట పెట్టుకుంటున్నారని విమ ర్శించారు.

విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి



- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా వ్యతిరేకంగా ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన పోరాటంలో అమరులైన విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో విద్యుత్ పోరాట అమరవీరుల 24 వ వర్ధంతి సందర్భంగా అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28న సీపీఐ(ఎం), వామపక్షాల ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ నిర్వహించగా హైదరాబాదు బషీర్ బాగ్ లో అప్పటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కాల్పులు జరిపిందని పేర్కొన్నారు. ఈ కాల్పుల్లో రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి లను పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 27 మంది పైన కాల్పులు జరపగా నెలలు తరబడి చికిత్స పొంది నేడు జీవిస్తున్నారని తెలిపారు. నేడు మళ్లీ ఎన్డీఏ ప్రభుత్వం నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్తు సవరణ చట్టం 2020 తీసుకొచ్చి మొత్తం రైతుల పైన ప్రజల పైన విపరీతమైన భారాలు వేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను ఖాతర్ చేయకుండా ఫెడరల్ వ్యవస్థకు ముప్పు తెచ్చే విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం,జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగా జానయ్య,నారసాని వెంకటేశ్వర్లు, కడెం కుమార్, జిల్లా కమిటీ సభ్యులు వనం సోమయ్య, పులసరి వెంకట ముత్యం,గాజు గళ్ళ ముత్తయ్య, కల్లేపల్లి భాస్కర్,గుండు సైదులు,కిన్నెర వెంకన్న, జంపాల స్వరాజ్యం, కోడి ఎల్లయ్య, చారి,ఎల్లయ్య, కండే బిక్షం పాల్గొన్నారు.

నూతనకల్: విద్యుత్ పోరాట అమరవీరుల ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి పిలుపునిచ్చారు బుధవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో విద్యుత్ అమరవీరులు రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి బాలస్వామిల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ



2000 సంవత్సరం ఆగస్టు 28న సిపిఎం, వామపక్షాల ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ నిర్వహించగా హైదరాబాదు బషీర్ బాగ్ లో అప్పటిచంద్రబాబు నాయుడు ప్రభుత్వం కాల్పుల్లో అమరు లయ్యారని గుర్తు చేశారు, వారి పోరాటం స్ఫూర్తిదా యకమన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బొజ్జ శీను గజ్జల శ్రీనివాస్ రెడ్డి కూసు సైదులు బత్తుల తిరుమలేశు బాణాల విజయ రెడ్డి ముండ్ల సంజీవ అనంతుల రాఘవులు ఉప్పుల వెంకన్న బొజ్జ మల్లయ్య సురేషు ఉప్పునూతల రమేషు భువనగిరి చంద్రయ్య ఉప్పుల కిరణం ఇరుగు శీను బాలగాని సోమయ్య పులుసు అశోకు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ని కలిసిన జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను బుధవారం మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ గోపగాని వెంకట్ నారాయణగౌడ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ కవిత హైదరాబాద్‌కు చేరుకున్న సందర్భంగా వారు కేసీఆర్ ని కలిసి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

ఎల్‌ఓసీ అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండలం మర్రికుంట టతండా గ్రామపం చాయతీకి చెందిన భూక్య నెహ్రూ తల్లి హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్లోఆరోగ్యంతో బాధ పడుతున్న భూక్య బుజ్జికి 2,50,000 రూపాయల ఎల్‌ఓసిని అందజేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు సుంకరి జనార్ధన్,శాగంటి రాములు, ధరావత్ జుమ్మిలాల్, పాలకుర్తి రాజయ్య, బత్తుల శ్రీను తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రయివేటు ఆస్పత్రుల్లో జిల్లా వైద్యాధికారి తనిఖీ

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని పలు ప్రయివేటు ఆసుపత్రుల్లో జిల్లా వైద్యాధికారి (డిఎంహెచ్ఓ) కోటాచలం బు ధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పశువుల సంతకి ఎదురుగా ఉన్న సన్ షైన్ పిల్లల ఆసుపత్రిని, రంగా థియేటర్ చౌరస్తా వద్ద ఉన్న అమృత ప్రైవేట్ ఆసుపత్రిని వైద్య అధికారులు తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పేషెంట్లను విచారించారు. మెడికల్ దుకాణాలను, ల్యాబ్‌ను తనిఖీ చేశారు. ప్రైవేట్ ఆస్పత్రిలో ఐసీయూలలో పేషెంట్లకు ఉన్నవాటికంటే ఎక్కువ బెడ్లను ఏర్పాటు చేయడం గమనించారు. వాటిపై డాక్టర్లను వివరణ అడిగారు. వారి వెంట డిసిహెచ్ఓ నిరంజన్, మీడియా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గడువులోపు సీఎమ్మార్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- పెండింగ్ బకాయిలపై ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

గడువులోగా సీఎమ్మార్ ధాన్యాన్ని ప్రభుత్వానికి అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మిల్లర్లను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ నందు సివిల్ సప్లై అధికారులతో సమావేశం ని ర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023- 24 ఖరీఫ్, రబీ సీజన్ లక్ష్యాలను సెప్టెంబర్ 30వ తేదీ కల్లా పూర్తి చేయాలని తెలిపారు. గతంలో సీఎమ్మార్ చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఎమ్మార్ పెండింగ్ బకాయిలపై సివిల్ సప్లయ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రత్యేక బృందాల ద్వారా మిల్లులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. అధికారులు సీఎమ్మార్ బియ్యం తీసుకోవడంలోనూ నాణ్యత ప్రమాణాలను పాటించాలని సివిల్ సప్లై అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ టి రాజేశ్వర్ డి ఎం సివిల్ సప్లై ప్రసాద్ ఏసీఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రుణమాఫీ కాని వారికి మ్యాపింగ్

నవతెలంగాణ-తిరుమలగిరి



అర్హులైన రుణమాఫీ వర్తించని రైతుల వివరాల నమోదుకు ప్రభుత్వం రైతు భరోసా పంట రుణమాఫీ యాప్ ను తీసుకొచ్చింది. ఆగస్టు 27 నుండి రుణమాఫీ కాని వారి వివరాలను నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించింది.రూ. 2 లక్షల లోపు మాఫీ కాని వారి రుణ ఖాతాలు ఆధార్ కార్డు తనిఖీ చేసి కుటుంబ సభ్యుల వివరాలను యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ మేరకు వ్యవసాయ అధికారి సిహెచ్ నాగేశ్వరరావు బుధవారం తొండ గ్రామంలో రేషన్ కార్డు లేకుండా రైతు రుణమాఫీ కాకుండా ఉన్నవారి 12 రైతు కుటుంబాలకు మ్యాపింగ్ చేయబడినదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన రుణమాఫీ వర్తించని రైతుల ఇంటికి నేరుగా వెళ్తామని రుణమాఫీ వర్తించని వారి లోను ఎకౌంట్లను ఆధార్ కార్డులను క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబ సభ్యుల వివరాలను పూర్తిగా తీసుకొని యాప్ లో అప్లోడ్ చేస్తామని తెలిపారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా తేదీలవారీగా 29 న అనంతారం మామిడాల. 30న నందపురం, జలాలపురం. 31న తాటిపాముల, గుండెపురి. 3న వెలిశాల, మాలిపురం, 4న సిద్ధి సముద్రం తండా, తిరుమలగిరి. 5న బండ్లపల్లి గ్రామాలలో పర్యటించి రుణమాఫీ కాని వారి వివరాలను తీసుకొని యాప్ లో అప్లోడ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ నాగేశ్వరరావు, తిరుమలగిరి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి కే.వెంకటరెడ్డి, జలాలపురం వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మీ చైతన్య రైతులు పాల్గొన్నారు.

ప్రత్యేక వైద్యుల నియామకం చేపట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్



నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక వైద్యులను నియమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. బుధవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ కేంద్రంలో ఉన్న 100 పడకల ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో డాక్టర్ల నియామకం చేపట్టకపోవడం వల్ల రోగులకు పూర్తిస్థాయిలో వైద్యం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గుండెజబ్బులు, ఆర్థోపెడిక్ డాక్టర్లను నియమించాలన్నారు. ఇటీవల కాలంలో విషజ్వరాలతో అల్లాడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు సరిపడా లేకపోవడంతో ప్రజలకు వైద్యం అందని ద్రాక్షగా మారిందన్నారు. నియోజకవర్గంలో అనేక సిమెంట్ పరిశ్రమలు,ఇతర పరిశ్రమలు ఉన్నాయని నిత్యం వెళ్లివా హనాలతో అనేక ప్రమాదాలు జరిగి కాళ్ళు, చేతులు విరిగిన సందర్భాలలో హాస్పటల్‌లో ఆర్థోపెడిక్ డాక్టర్ లేకపోవటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని హాస్పటల్లో పూర్తి స్థాయిలో వైద్యులను నియమించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం,వట్టెపు సైదులు, మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, జి.ఎం.పి.ఎస్ జిల్లా నాయకులు పాశం వెంకట నారాయణ, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు రేపాకుల మురళి,చిన్నం వీరమల్లు,చింతకాయల మల్లయ్య పాల్గొన్నారు.

రైతు కుటుంబ నిర్ధారణ

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండలంలోని ఏపూర్ గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి రైతు భరోసా పోర్టల్ నందు రైతుల యొక్క వివరాలను రుణమాఫీకి సంబంధించిన రైతు కుటుంబ వివరాలను నిర్ధారణ చేసి పంపించినట్టు మండల వ్యవసాయ అధికారి దివ్య తెలిపారు. ఆత్మకూరు ఎస్ మండలంలో మొత్తం 613 మంది రైతుల కుటుంబ వివరాలను నిర్ధారణ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు శివమూర్తి ,బాలాజీ రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ సాంస్కృతిక శిఖరం గద్దరన్నా

- తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి
- ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో యుద్ధనౌక గద్దర్ గాన స్మరణం


నవతెలంగాణ-సూర్యాపేట



యుద్ధనౌక గద్దరన్నా పాటకు పోరాటం నేర్పి తన గలాన్ని తూటాగా మార్చి అన్యాయం పై ఎక్కుపెట్టిన తెలంగాణ సాంస్కృతిక శిఖరం గద్దరన్నా అని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక శుభమస్తు బ్యాంకెట్ హాల్ లో బహుజన యుద్ధనౌక డా ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో జరిగిన యుద్ధనౌక గద్దర్ గాన స్మరణం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యుద్ధనౌక గద్దరన్నా తో గడిపిన క్షణాలు నాలో పోరాటాన్ని రగిలించిన నిప్పు కనికలు అని అన్నారు. గద్దరన్నాతో సంభాషించిన మాటలు మరువలేనిదని తెలిపారు. నేనొక ప్రజా గొంతుకై పేలిన తూటాలు ఆయన గుర్తుగా మిగిలిన జ్ఞాపకాలు పేదల పక్షాన నేనెగరేసే బావుటాలు అని పేర్కొన్నారు.గద్దరన్నా గానం తెలంగాణ వేదం అన్నారు.ఆయన గొంతుక తెలంగాణ దిక్కార స్వరం అని రూపం తెలంగాణ స్వరూపం అని కొనియాడారు. గద్దరన్నా మరణం ప్రతి ఒక్కరి గుండెకు శాశ్వత గాయం అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు పట్టణంలో కళాకారులు ఆటపాటలతో భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు కళాకారులు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. ఏపూరి సోమన్న తనదైన శైలిలో ఆడి-పాడి గద్దరన్న పై ఉన్న ప్రేమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కాశిం,డాక్టర్ పసునూరి రవిందర్,వంగపల్లి పుష్ప,రెలా రెలా గంగ,వేముల పుష్ప,తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంతుల మధు,యస్.ఎఫ్.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దనియాకుల శ్రీకాంత్ వర్మ,డేవిడ్ కుమార్, యతకుల సునీల్, అశోక్, సంపత్,సయ్యద్ రషీద్,పాండు,ఉపెందర్,కవులు, కళాకారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'రాజకీయ దురుద్దేశంతోనే కవితపై కేసు'

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రాజకీయ దురుద్దేశంతోనే ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ప్రభుత్వం మద్యం కేసును నమోదు చేయించిందని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈడి సిబిఐ వంటి దర్యాప్తు సంస్థలను తమ చెప్పు చేతల్లో పెట్టుకొని ప్రతిపక్ష నాయకులపై దాడులు చేయించుకుంటూ పబ్బం గడుపుకుంటుందన్నారు దర్యాప్తు సంస్థలు 20 నెలలుగా 493 మంది సాక్షులను 57 మంది నిందితులను విచారించి ఒక్క రూపాయి కూడా రికవరీ చేయకపోవడం ఈ కేసు పై పలు అనుమానాలు వ్యక్తం చేయాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు మద్యం కేసు విషయంలో సిబిఐ ఈడీలపై సుప్రీంకోర్టు కూడా అనుమానం వ్యక్తం చేయటం దర్యాప్తు సంస్థల పనితీరును తెలియజేస్తుంది అన్నారు కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు షేక్ అది మల్లేపల్లి నరసింహారావు వీరమల్ల సుందరయ్య చికూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల క్షేత్రస్థాయి పర్యటన

నవతెలంగాణ-రామన్నపేట

రైతు రుణమాఫీ 2024 ప్రక్రియలో భాగంగా రేషన్‌కార్డు లేని కుటుంబ వివరాల కొరకు వ్యవసాయ అధికారులు ఈనెల 28 నుండి గ్రామాలు పర్యటించి, వివరాలను సేకరించనున్నారు. 28న రామన్నపేట, 29న తుమ్మలగూడెం, 30న లక్ష్మాపురం, కొత్తగూడెం, శోభనాద్రి పురం. 31న నిర్నెముల, నిదానపల్లి. సెప్టెంబర్ 2న బి తుర్కపల్లి, సురారం, బాచుప్పల. 3న ఏన్నారం, కుంకుడుపాముల, 4న కక్కిరేణి. 5న పల్లివాడ, మునిపంపుల.6న రామన్నపేట, కొమ్మాయిగూడెం. 9న దుబ్బాక, జనంపల్లి. 10న ఇస్కిల్లా, ఉత్తటూరు. 11న వెల్లంకి, సర్నేనిగూడెం.12 న సిరిపురం, బోగారం గ్రామాలలో వ్యవసాయ అధికారులు రైతు రుణమాఫీకి సంబంధించి కుటుంబసభ్యుల నిర్ధారణ గ్రూపింగ్ చేయుట గురించి గ్రామాల వారీగా షెడ్యూలు ఇచ్చారు.

మేజర్ ధ్యాన్‌చంద్ స్మారక క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి



భారతీయ హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకొని యువజన క్రీడల ప్రభుత్వ జిల్లా శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పురుషులకు మహిళలకు వేరువేరు పోటీలను నిర్వహించారు 50 సంవత్సరాలు పైబడిన వారికి నడకపందెం 50 సంవత్సరాల లోపు వారికి పరుగు పందాలు, లెమన్ అండ్ స్పూన్, షాట్ పుట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, చదరంగం పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమములో జిల్లా యువజన మరియు క్రీడల అదికారి చే ధనుంజయ, సెక్రటరీ బాలకృష్ణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, పిఇటి, పిడిలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన సమస్యలను పరిష్కరించాలి

- జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



గిరిజన సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో ఆయన నిర్వహించిన సమీక్షలో వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు కమిషన్ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మారుమూల తండాలలో, గ్రామాలలో గిరిజన సమస్యల పట్ల అధికారులు చొరవ తీసుకొని న్యాయం చేయాలని సూచించారు. గిరిజనుల సమస్యలపై ఆన్లైన్లో కూడా ఫిర్యాదులు అందించవచ్చునని సూచించారు. సింగన్నగూడెం బాలిక హాస్టల్, ఎల్లమ్మ గుడి బాయ్స్ హాస్టళ్లలో డ్రైనేజీ సమస్యలు రెండు రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. 2005 సంవత్సరానికి ముందు నుండి సేద్యం చేస్తున్న గిరిజనులకు భూమి హక్కు కల్పిస్తూ పట్టాలు జారీ చేయాలని సూచించారు. ధరణిలో లోపాలు ఉన్నాయని, భూమి ఉన్న వారికి పట్టాలేదని, పట్టా లేని వారికి భూమి ఉందని, ధరణిలో నిజమైన వారికి న్యాయం జరగాలని, గిరిజనులకు సంబంధించి ధరణి వివరాలు అందించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. అట్రాసిటీ సంబంధించిన కేసులు చార్జిషీట్ దాఖలు కాగానే వంద శాతం నష్టపరిహారం బాధితులకు అందించేలా చర్యలు తీసుకోవాలని డీసీపీకి సూచించారు. లప్పానాయక్ తండాలో భూమి కోల్పోయిన వారికి ఈరోజు భూమి రేటు కట్టిచ్చేలా, లేదా భూమికి భూమి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 8 గిరిజన పాఠశాలలు మూసి వేయడం జరిగిందని, అందులో రెండు స్కూళ్లను తిరిగి తెరిచారని, మిగతా ఆరు స్కూళ్లను కూడా తిరిగి ప్రారంభించాలని సూచించారు. జిల్లాలో సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి కోసం స్థలం, బంజారా భవన్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. యాదగిరిగుట్ట వై.టీ.డీ.ఏ. పరిధిలో అన్ని రకాల ఉద్యోగాలలో ఎస్టీ రోస్టర్ సరిగా మెయిన్టెన్ ట్రైన్ చేసేలా, రిజర్వేషన్లు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో పనిచేసే మహిళా ఉద్యోగులు బయటి ప్రాంతాల నుండి వచ్చి వెళుతున్నందున వారికి పోలీస్ భద్రత కల్పించాలని డీసీపీకి సూచించారు. తండాలలో రోడ్ల సౌకర్యాలను మెరుగుపరచాలని, మెయిన్ రోడ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే గంగాధర్,రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, జిల్లా గిరిజన సంక్షేమ ఇన్చార్జి అధికారి నాగిరెడ్డి, నీటి పారుదల శాఖ ఎస్ఈ శ్రీనివాస్, వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



పోరాటాల ఫలితంగానే..

విద్యుత్ సంస్కరణల నిలిపివేత

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

విద్యుత్ అమరవీరుల పోరాట ఫలితంగానే విద్యుత్ సంస్కరణలు ఆగాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్లో విద్యుత్ అమరవీరుల వర్ధంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ సంస్కరణలు ఆపాలని పెంచిన విద్యుత్ బిల్లును తగ్గించాలని హైద్రాబాద్ నగరం బషీర్ బాగ్‌లో జరిగిన విద్యుత్ పోరాటంలో బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డిలు ప్రాణత్యాగాలు చేసిన ఫలితంగానే నేడు విద్యుత్ సంస్కరణలు ఆగాయని నాడు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం ప్రజల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తూ, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ నాడు ప్రజల నడ్డివిరిచే విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి ప్రజల మీద అనేక భారాలను మోపాలని చూస్తున్నారు అని వారు అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా ప్రయోజనకర విధానాలను, పథకాలను పక్కకు పెట్టి ఆలోచన అవగాహన లేని పరిపాలనను చేస్తున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతీ కుటుంబానికి ఉచిత కరెంటు ఇచ్చే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది అని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ రంగం అయినా సంస్థలను ప్రవేటు పరం చేసే ఆలోచనను ఉపసంహరించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, నాయకులు ఎండి సలీం, రాంబాబు, నరేష్, కిరణ్, మహేష్ పాల్గొన్నారు.

రేపు ఆర్డీఓ కార్యాలయాల ముందు ధర్నాలు..

ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చలేదని దీనికి నిరసనగా ఈనెల 29న భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయాల ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తెలిపారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో రుణమాఫీ కాని రైతులు అయోమయంలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో అప్పులున్న రైతుల సంఖ్య 70 లక్షలు ఉంటే రుణమాఫీ 20 లక్షల మందికి మాత్రమే అయిందన్నారు. ఎస్ఎల్‌బిసి లెక్కల ప్రకారం



రైతుల రుణాలు మొత్తం 45 వేల ఐదు వందల కోట్లు అవసరం ఉండగా రాష్ట్ర ముఖ్యమంత్రి 40 వేల కోట్లు అవసరమని తెలిపి తరువాత 31 వేల కోట్లు ఫైనల్ చేసి రుణమాఫీకి 26 వేల కోట్లు బడ్జెట్లో పెట్టి చివరికి మాఫీ చేసింది మాత్రం 1793 కోట్లు మాత్రమే అని అన్నారు. దీని బట్టి చూస్తే మాటలు తప్ప చేతలు లేవని వారన్నారు. రుణమాఫీ కాని రైతుల గందరగోళాని తెరదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో ఇంటింటికి సర్వే నిర్వహించాలని వారు అన్నారు. రుణమాఫీ కానీ రైతులంతా రేపు ఆర్డీవో కార్యాలయాల ముందు జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు ,దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం



ఉపాధ్యాయ, ఉద్యోగల పాలిట శాపంగా మారిన సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోతుకు సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఏ లను వెంటనే విడుదల చేయాలి, పీఆర్సి నివేదికను తెప్పించుకొని పి ఆర్ సి ని ప్రకటించాలి, 2023 జూలై నుంచి ఈ ఆర్ సి ని అమలు చేయాలి ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడం కు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిలు దొడ్డి స్వామి, కొణతం శ్రీను జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కట్ట రమేష్ జిల్లా సీనియర్ నాయకులు డి వెంకన్న, మిరియాల దామోదర్, మండల అధ్యక్షులు దర్శనం వెంకన్న ప్రధాన కార్యదర్శి జూకంటి కర్ణాకర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రేపు వీరారెడ్డి స్మారకభవన ప్రారంభోత్సవం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, అమరజీవి కళ్లెం వీరారెడ్డి స్మారకార్థం, ప్రజల అవసరాల కోసం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్మించిన భవనాన్ని ఈనెల 30న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రారంభించనున్నారని, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సబ్బండ వర్గాల పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లిలో వీరారెడ్డి స్మారక భవనాన్ని పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి స్థానిక నాయకత్వంతో నర్సింహ కలిసి పరిశీలించి మాట్లాడారు. అనేక త్యాగాలకు, పోరాటాలకు సాయుధ పోరాట సమరంలో ప్రజల పక్షాన నిలబడి దొరలకు, జాగిర్దారులకు, రజాకార్లకు వ్యతిరేకంగా బాంచన్ దొర కాళ్ల మొక్కుతానన్నా బక్క చిక్కిన పేదలతో బంధువులు పట్టించి అసువులు బాసిన అమరవీరుల గడ్డ పిల్లాయిపల్లి అని అన్నారు. కామ్రేడ్ కళ్లెం వీరారెడ్డి ఆనాడు భూమికోసం, భుక్తి కోసం పోరాడుతూనే కులవివక్షకు వ్యతిరేకం కృషి చేస్తూ అందరికీ విద్య కావాలని గ్రామంలో పాఠశాల ప్రారంభించి అందరికీ విద్యనందించిన కలం యోధుడని అన్నారు. తన జీవితాంతం ప్రజల పక్షాన పోరాడిన గొప్ప నాయకుడని అన్నారు. వారి జ్ఞాపకార్థం నిర్మించిన భవనం ప్రజలకు, ప్రజా పోరాటాలకు ఒక వేదిక కాబోతుందని అన్నారు. 30 తేదీన కార్యాలయ ప్రారంభోత్సవానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొంటున్నారని తెలియజేశారు. కావున ఈ సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, సభ్యులు కంజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి

సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసన దీక్ష, మహా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మె చేస్తున్న సందర్భంలో రేవంత్ రెడ్డి హన్మకొండలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నెలరోజులల్లో రెగ్యులర్ చేస్తామని, బేసిక్ పే అమలు చేస్తామని హామీ ఇచ్చారనీ గుర్తు చేశారు. గత 9 నెలల్లో అనేక సార్లు కలిసి న్యాయం చెయ్యాలని వినతి పత్రాలు ఇచ్చినప్పటికి న్యాయం జరగలేదన్నారు. ఇప్పటికే 169 మంది ఉద్యోగులు వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోయారనీ, ఐనా ప్రభుత్వం చిల్లి గవ్వ ఇవ్వకుండా మరణంలో కూడా న్యాయం జరగలేదనీ ఆరోపించారు. 61 సంవత్సరాలు నిండిన వారిని నిర్దాక్ష్యన్యంగా 100 పైన ఉద్యోగులను రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వకుండా తొలగించాలని అన్నారు. దశల వారీగా పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించి సమగ్ర శిక్షా ఉద్యోగులకు రెగ్యులరైజ్ చేసే వరకు పోరాటం చేస్తామని సమస్యల పరిష్కారానికి సమ్మెకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

నేడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మధ్య పురం రాజు

నవతెలంగాణ-గుండాల



రైతులందరికీ ఆగస్టు15లోపు రూ.2లక్షల రూపాయలలోపు రుణమాఫీ చేస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు నెరవేరలేదని దీనికి నిరసనగా నేడు మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకాల్లో దొర్లిన సాంకేతిక లోపాల వల్ల రాష్ట్రంలో రుణమాఫీ కానీ రైతులు రైతు వేదికల చుట్టూ తిరుగుతూ అయోమయంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అప్పులు ఉన్న రైతుల సంఖ్య 70 లక్షలు ఉంటే ఇప్పటి వరకు రుణమాఫీ అయినది కేవలం 20 లక్షల మందికి మాత్రమే కాగా రైతుల రుణాల మొత్తం 49 వేల ఐదు వందల కోట్లు అవసరం ఉండగా రాష్ట్ర ముఖ్యమంత్రి 40,000 కోట్లు అవసరం అని తెలిపి తరువాత 31 వేల కోట్లు ఫైనల్ చేసి రుణమాఫీకి 26 వేల కోట్లు బడ్జెట్లో పెట్టి చివరికి మాఫీ చేసింది.మాత్రం 1793 కోట్లు మాత్రమే అని వివరించారు.దీన్నిబట్టి చూస్తే రుణమాఫీ వ్యవహారం మూడు అడుగులు ముందుకు రెండు అడుగులు వెనక్కి అనే విధంగా ఉందని విమర్శించారు.రుణమాఫీ కానీ రైతుల గందరగోళానికి తెరదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో ఇంటింటి సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు.రుణమాఫీ కానీ రైతులంతా నేడు మండల తహశీల్దారు కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఆయన వెంట సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, ఎండీ ఖలీల్, బత్తిని భిక్షం తదితరులు పాల్గొన్నారు.

విషజ్వరాల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషపూరితమైన జ్వరాల నిర్మూలనకు, వైద్య అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ బుధవారం ప్రభుత్వాన్ని, వైద్య అధికారులను ఒక ప్రకటనలో కోరారు. ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో జ్వర పీడితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు చెందుతున్నారన్నారు. ఆలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల టెస్టులు చేసుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని రకాల టెస్టు లేకపోవడం కారణంగా, జరపీడుతులు బయటికి వెళితే ప్రైవేటు ఆస్పత్రులలో, ల్యాబ్‌లలో పేదల నుండి ముక్కు పిండి డబ్బులు వేలలో వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మారుమూల గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని వైద్యాధికారులను కోరారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని, ఎన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వైద్య పరీక్షలకు కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.

విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సంఘమిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ బొట్ల సంపత్ ఆధ్వర్యంలో ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో విద్యార్థులకు టీ షర్ట్స్, వాటర్ బాటిల్, టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరశు రాములు, భాను, వాసు,విద్యార్థి భరత్, శివ, శ్రీకాంతు పాల్గొన్నారు.

వరి, మెట్టపంట పనులను పరిశీలించిన విద్యార్థులు



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌కు చెందిన విద్యార్థులు భువనగిరి మండలంలోని వీరవెల్లి, చందుపట్ల గ్రామాల్లో వరి నాట్లు మెట్ట పంటలను పరిశీలించి, పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమ విద్యార్థినులు (దీప్తి, పూజ, పూజిత, పూజ, ఝాన్సి, సుభాషి, అంజలి భవాని) ఏరువాక శాస్త్రవేత్తల సమక్షంలో వీరవెల్లి గ్రామంలో రేగు శ్రీశైలం రైతు పొలంలో వరి నారు పీకడం, పొలంలో పంచడం, నాట్లు వేసే పనిలో భాగమై రైతుల నుండి తమ అనుభవాలను అడిగి నేర్చుకున్నానీ, వ్యవసాయ కూలీల కూలీ ఖర్చు, శ్రమ వివరాలను రికార్డు చేసుకున్నారు. అనంతరం, వీరవెల్లి గ్రామంలో గల వివిధ పంటలను పరిశీలించారు. వరిలో సకాలంలో కలుపు నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. కాండం తొలిచే పురుగు ఉధృతి ఉన్న చోట వాడవలసిన పురుగు మందులను, ప్రత్తి పంటలో రసం పీల్చే పురుగుల యాజమాన్యం, బెండ పంటలో కాండం , కాయ తొలిచే పురుగు యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. గ్రామంలో గల కొర్ర పంటను, పెసర పంటలను శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతు కంచి మల్లయ్య పాల్గొన్నారు.

హైడ్రా చట్టాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలి



- ప్రభుత్వానికి అఖిలపక్ష కమిటీ సూచన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైడ్రా చట్టాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని కోరుతూ ఆలేరు మండల కేంద్రంలో బుధవారం అఖిలపక్ష కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచన చేసింది. వైఎస్ఎన్ ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించిన అఖిలపక్ష కమిటీ సమావేశంలో సభ్యులు మాట్లాడారు. బీర్లఐలయ్య ఆలేరు ఎమ్మెల్యేగా గెలిచి 8 నెలలు కావస్తున్నా.. ఆలేరు రెవెన్యూ డివిజన్ అధికార ప్రకటన రాకపోవడం సోచనీయమన్నారు. రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కోసం ఉద్యమాన్ని దశలవారీగా ఉధృతం చేస్తామన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్లో కొత్తగా హైడ్రా చట్టాన్ని తీసుకొచ్చినందుకు తమ కమిటీ తరఫున హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ హైడ్రా చట్టాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రవేశపెట్టి చెరువులు, నాళాలను అక్రమనదారుల నుంచి స్వాధీనం చేసుకొని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, కమిటీ సభ్యులు రాచకొండ జనార్ధన్, మొరిగాడి శేఖర్, చెక్క వెంకటేష్, ఎండి సలీం, బాంబే రవి, కామిటికారి అశోక్ ,సముద్రాల సత్యం, కామెడీ ఉప్పలయ్య, కళ్లెపు అడవయ్య, బెజాడి కుమార్, కట్ట సమరసింహారెడ్డి, మంచన్న మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

జూట్ బ్యాగుల పంపిణీ



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్రావు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని కోరుతూ స్థానిక బిజెపి నాయకులు జూట్ బ్యాగులను మహిళలకు పంపిణీ చేశారు. అంతకు ముందు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిలిగే శ్రీనివాస్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డేమన్ నరేందర్ ,జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జాంగిర్, పత్తిరాములు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రాజు, సంపత్, సోమయ్య పరమణి స్వామి, మహిళా అధ్యక్షురాలు చింతకింది కీర్తి పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం, సాయం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



మండల పరిధిలోని వంగపల్లి గ్రామంలో బందెల ఎల్లమ్మ అబ్బురబోయిన పాండు కుమార్తె వివాహా వేడుకలో గజం సురేష్ వివాహా వేడుకలో మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జాంగిర్‌గౌడ్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి రూ.5వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కోల లింగం గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి యాకూబ్, మాజీ వార్డు సభ్యులు ఎండి ఉస్మాన్, గొట్టిపర్తి బాలరాజ్ గౌడ్, కోల శ్యామ్‌గౌడ్, కోల కృష్ణ గౌడ్, బాబురావు గౌడ్, బుడిగే వెంకటేష్ గౌడ్, సగ్గు కృష్ణయ్య, బాలరాజు, సగ్గు బాబు పాల్గొన్నారు.

ఓపెన్ స్టడీ సెంటర్‌ను సందర్శించిన జాయింట్ డైరెక్టర్

నవతెలంగాణ- భువనగిరి అర్బన్



జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి కళాశాలలో నిర్వహించబడుతున్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌ను జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టడీ సెంటర్‌కు సంబంధించిన నిర్వాహకులతో, సంబంధిత సబ్జెక్టులకు చెందిన కౌన్సిలర్‌లతో సమావేశమై పలు అంశాలను చర్చిస్తూ స్టడీ సెంటర్ కు మరింత బలాన్ని మెరుగుపరిచే వ్యూహాలపై చర్చించారు. డిగ్రీ, పీజి విద్యలను చదువుకోవాలనుకునే వారికి అందుబాటులో ఉండేలా, నాణ్యమైన విద్యను అందించడానికి గత 40 సంవత్సరాలుగా కట్టుబడి ఉన్నామని, నేటి పోటీ ప్రపంచంలో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానాన్ని అందించడానికి అధ్యయన కేంద్రం తన ప్రయత్నాలను రెట్టింపు చేయాలని ఫోన్ ఇన్ ద్వారా ఓపెన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సుధారాణి తెలిపారు. సరైన విధానం, మద్దతుతో ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ మన ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే అకడమిక్ ఎక్సలెన్స్‌కు కేంద్రంగా మారగలదనీ, విద్యార్థులు అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలను గుర్తించడానికి, సమర్థవంతమైన పరిష్కారాలను అమలు చేయడానికి మేము కేంద్రంతో కలిసి పని చేస్తామన్నారు. వారివెంట కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేశ్, బి.బాలయ్య, అధ్యాపకులు బాల్ రెడ్డి, సుధ, శివప్రసాద్, సత్యనారాయణ, బాల రాజు, పాండురంగం, లింగమూర్తి, ఆసిఫ్, శివ, పవన్ కుమార్, యాదగిరి, శశికిరణ్, బాలరాజు ఉన్నారు.

షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

నవతెలంగాణ-చౌటుప్పల్



రాష్ట్ర ప్రభుత్వం షరతులు లేకుండా రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ అందరికీ వర్తింపచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్‌చేశారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలు ఆర్థిక భారం తగ్గించుకునే విధంగా కనబడుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన రుణమాఫీ కొందరికే అందడంతో ప్రజా ఆగ్రహానికి గురైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ సంపూర్ణంగా అమలుచేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. రైతులు రుణమాఫీ విషయంలో అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. నిత్యం బ్యాంకుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు రైతుల నుండి సేకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం చేసి రైతులకు రుణమాఫీ చేసి న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండలకార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, నాయకులు దుబ్బాక భాస్కర్, పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉడుత రామలింగం, కొండూరి వెంకటేశ్, బద్దుల సుధాకర్, నేనావత్ రవి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | ఆగస్టు 29, 2024 | www.navatelangana.com

విద్యుత్ వైర్లను కమ్మేసిన చెట్లు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



అలేరు మండల కేంద్రంలోని మండల వ్యవసాయ కార్యాలయం వద్ద విద్యుత్ తీగలకి చెట్ల పొదలకు అల్లుకున్నాయి. వ్యవసాయ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే విద్యుత్ కార్యాలయం ఉంటుంది. ఇటీవల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పలు విద్యుత్ ప్రమాదాలు మండలంలో జరిగాయి. పాడిపశువుల మృత్యువాత పడ్డాయి. వెంటనే విద్యుత్ శాఖ చెందిన అధికారులు, ప్రమాదం జరగకముందే చెట్లను తొలగించి, పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించాల్సి ఉంది. పై విషయం గురించి ఏఈ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లాగా విద్యుత్ వైర్ల అల్లుకున్న చెట్లను తొలగిస్తామని, సమస్యను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

అర్హులందరికీ రుణమాఫీ అందించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



అర్హులైన రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీతో పాటు రైతు భరోసా ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్సార్ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన నేడు కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు అర్హత కలిగిన కలిగిన రైతులందరికీ రైతు రుణమాఫీ అమలు కాకపోవడంతో వారు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు 50శాతం మాత్రమే వర్తించిందని అన్నారు. కలెక్టరేట్ ముందు ధర్నాలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చెరుకు పెద్దులు మండల కమిటీ సభ్యులు ఆమనగంటి ఐలయ్య దండు రవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ.. విద్యారంగ పరిరక్షణకు పోరు యాత్ర

- సెప్టెంబర్ 2నుంచి 6వరకు ఎస్ఎఫ్ఐ మోటార్ సైకిల్ యాత్ర
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్




సంక్షేమ హాస్టల్ సంరక్షణ.. విద్యారంగ పరిరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు నిర్వహించే మోటార్ సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ పిలుపునిచ్చారు. ఆ సంఘం నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం సంక్షేమ హాస్టల్లో సంరక్షణ ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ పోరు యాత్ర కరపత్రం ను విడుదల చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈ పోరు యాత్ర సెప్టెంబర్ 2న మునుగోడు నియోజకవర్గం చండూరులో ప్రారంభమై నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 27 మండలాల్లో యాత్ర కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థులకు, గురుకుల విద్యార్థులకు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ పోరు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యంతో దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని అన్న మాటలు నీటీ మూటలుగా మారిపోతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా రంగం పై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి విస్మరించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ హాస్టల్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు, గురుకుల పాఠశాల విద్యార్థులు రోజుకు 33 రూపాయలు 55 పైసలతో మూడు పూటల భోజనం ఏ విధంగా సాధ్యమైతుందని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు గురుకుల పాఠశాల విద్యార్థులకు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు సోంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికై నల్లగొండ జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న మోటార్ సైకిల్ యాత్ర లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘంరాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్యనల్లగొండ డివిజన్ ఉపాధ్యక్షులు కిరణ్, మునుగోడు డివిజన్ నాయకులు సన్ని, స్పందన, మనిషా,కల్పన, రాధిక, స్వప్న, సుందరి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

వీరులగన్న గడ్డ పిలాయిపల్లి

- తెలంగాణ సాయుధ పోరాట యోధులు, అమరజీవి కళ్ళెం వీరారెడ్డి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



పిల్లాయిపల్లి గ్రామంలో కళ్లెం వంశంలో జానకమ్మ లక్ష్మారెడ్డి పుణ్య దంపతులకు ప్రథమ సంతానం1892లో జన్మించి పువ్వు జూపుట్టగానే పరిమళించు చందంగా సమాజంలో అట్టడుగు ప్రజలైన హరిజనులు ఉదాహరణకై తన తొమ్మిదవ ఏటనే అంటరానితనమును పాపమని తన తల్లిదండ్రులు ఎంత నివారించిన దళితులతో కలిసిమెలిసి తిరగడంతో భోజనం చేసి పనులు చేసేవాడు. ఉన్నత కులాల వారు పరమ నీచునిగా కులహీనునిగా వెలివేసిన వేరొక తన ముందడుగు వేసేవారు ఏనాడు వెను తిరగలేదు 1929 సంవత్సరంలో విద్య అభివృద్ధికై గురుకుల పాఠశాల స్థాపించి ఆనాడు గురుకుల స్థాపన గౌరవం పిలాయిపల్లి పాఠశాల దక్కింది.. ప్రారంభోత్సవానికి ఆంధ్ర పితామహుడు విజ్ఞానవంతుడైన మాడపాటి హనుమంతరావు వీర తెలంగాణ పోరాట రథసారథి రైతు కూలీల హక్కుల పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి ప్రారంభించారు విద్యనభ్యసించి పోలీస్ పటేల్ చేస్తూ నైజాం సర్కారుకు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రజల పక్షాన నిలబడి పాఠశాలలు స్థాపించి విద్యను అందించిన మహెూన్నతమైన వ్యక్తి మధ్యపానము అమలు జరగాలంటే ప్రజలను అక్షరాసులను చేయాలన్న గృహ సంకల్పంతో అమరజీవి వీరారెడ్డి 1940 పిలాయిపల్లి గ్రామంలో ఒక అనాధికార పాఠశాలను నెలకొల్పి ప్రవీణ్యులైన ఉపాధ్యాయులను నియమించి ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయం లేకుండా తన సహచరుల నుండి కానుకలను కొందరిని వెంటబెట్టుకొని బిక్ష టన చేసి ఉపాధ్యాయులను పోషించి పాఠశాలలు నడిపించిన మహెూన్నతమైన వ్యక్తి..కులవ్యక్షతను వ్యతిరేకించి కులంతా వివాహం చేసుకొని ప్రజలకు ఆదర్శంగా నిలిచారు కమ్యూనిస్టులు బలిదానాలు జరిగిన ప్రాంతం కమ్యూనిస్టులు ప్రతీకారంతీర్చుకున్న ఊరు పిలాయిపల్లి నిజాం సర్కారు ప్రవేశపెట్టిన వ్యక్తి చాకిరికి వ్యతిరేకముగా పోరాడుతున్న దున్నేవానిదే భూమి కావాలన్న ఆశయ సాధనకై అరమరికలు లేకుండా ఆవిరాల కృషి సాగిస్తేనే బ్రిటిష్ పాలకుల ఉక్కు పాదాల కింద నగిలిపోతున్న భారత దేశ స్వాతంత్రసమర్ధరణకై కంకణం కట్టుకున్న వీరారెడ్డి. 438 సర్వేనెంబర్ 1949-50 సంవత్సరంలో 100 ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు 1971లో సుమారు 150ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులది 1981 నుండి 2001వరకు సర్పంచులు కమ్యూనిస్టులు పాలించిన ఊరు పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇల్లు కంటిన్చిన ఘనత కమ్యూనిస్టులు మహెూజ్వల చరిత్ర కలిగిన వీర తెలంగాణ సాయుధ రహితంగా పోరాటంలో ఫిలాయిపల్లి ప్రాంతానికి వన్నెతెచ్చిన కామ్రేడ్లు అనేక త్యాగాలకు పోరాటాలకు, సాయుధ పోరాట సమరంలో ప్రజల పక్షాన నిలబడి దొరలకు, జాగిర్దారులకు, రజాకార్లకు వ్యతిరేకంగా బాంచన్ దోర కాళ్ళ మొక్కుతానన్నా బక్క చిక్కిన పేదలతో బంధువులు పట్టించి అసువులు బాసిన అమరవీరుల గడ్డ పిల్లాయిపల్లి కామ్రేడ్ కళ్లెం వీరారెడ్డి ఆనాడు భూమికోసం, భుక్తి కోసం పోరాడుతూనే కులవివక్షకు వ్యతిరేకం అందరికీ విద్య కావాలని గ్రామంలో పాఠశాల ప్రారంభించి అందరికీ విద్యనందించిన కలం యోధుడ. తన జీవితాంతం ప్రజల పక్షాన పోరాడి గొప్ప నాయకుడని. వారి జ్ఞాపకార్థం నిర్మించిన భవనం ప్రజలకు, ప్రజా పోరాటాలకు ఒక వేదిక కాబోతుంది.

'విద్యార్థులు సత్ప్రవర్తనతో ఉన్నత శిఖరాలను అధిరోధించాలి'

నవతెలంగాణ-మర్రిగూడ

విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్సై కే.రంగారెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని ఎరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ జగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో" ఆగస్టు 29 జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు నోట్ పుస్తకాలు,బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.సమాజంలో సేవా దృక్పథం కలిగి ఉండడం ఎంతో గొప్ప విషయమని, జగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు,నోట్ పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేసినందుకు ఫౌండేషన్ చైర్మన్ ను,ఫౌండేషన్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలతి,ఫౌండేషన్ చైర్మన్ దుర్గా కళ్యాణి,ఫౌండేషన్ సభ్యులు జోష్నా రెడ్డి,పూర్ణచందర్ రెడ్డి,రామచందర్, అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో ఇంటర్నేషనల్ బ్లాక్ బెల్ట్ సాధించిన అంజి

నవతెలంగాణ-నకిరేకల్

రాయపూర్, చత్తీస్గడ్ లో జరిగిన జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా16వ నేషనల్ మాన్సూన్ ప్రత్యేక శిక్షణ తరగతులు, బెల్ట్ పరీక్షలలో నకిరేకల్ కు చెందిన అలువల అంజి జపాన్ ఇంటర్నేషనల్ బ్లాక్ బెల్ట్ మొదటి డిగ్రీ పరీక్షలో ఉతిర్ణత సాధించి, జపాన్ కరాటే మెంబర్షిప్ కు ఏంపికైయ్యడు. ఈ జాతీయ పరీక్షలో 25 మంది పాల్గొనగా ముగ్గురు ఉతిర్ణత సాధించారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అంజిని జపాన్ మాస్టర్ షిహన్ తనియమ తకుయ అభినందించారు. ఇండియా చీఫ్ షిహన్ ఆనంద్ రత్న నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో సిహెచ్ శివరాం, చరణ్‌కుమార్‌లు పాల్గొన్నారని సౌత్ ఇండియా చీఫ్ సెన్సయ్ రాపోలు సుదర్శన్ మాస్టర్, జిల్లా ఉపాధ్యక్షులు అంతటి సోములుగౌడ్‌లు తెలిపారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని బేగంపేట వాగు నుండి రాత్రి వేళలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ తెలిపారు. బుధవారం ఆయన వివరాలు చెబుతూ మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో సమాచారం మేరకుపోలీసు సిబ్బందితో కలిసి బేగంపేట వాగులో అక్రమంగా ఇసుక నింపిన మూడు ట్రాక్టర్లను కనుగొని వాటిని స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసినట్లు వివరించారు.

సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నవ తెలంగాణ-సూర్యాపేట



విద్యాశాఖ లోని సమగ్ర శిక్షా లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేసి విద్యాశాఖ లో విలీనం చేయాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రారంభించిన ర్యాలీ లో ఆయన మాట్లాడారు. సమగ్ర శిక్ష విభాగం విద్యాశాఖ పరిధిలో ఉండి 15 ఏళ్ల నుండి చాలీ చాలని వేతనాల తో పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 22 వేల మంది జెజివిబిలలో, ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందక పొగా, మరణిస్తే అంత్యక్రియలకు కూడా డబ్బులు లేక విరాళాలు సేకరించి దహన సంస్కారాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని సిఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, అధికార ప్రతినిధి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సయ్యద్, కార్యదర్శి రాంబాబు, గగులోతు చిన్న, ఐఆర్ పిలు, టుటిఐలు, ఎల్ డి లు, ఎంఎస్ లు పిటిఐ లు పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు

నవతెలంగాణ-నకిరేకల్

పంట రుణమాఫీ కానీ రైతుల వివరాలను ఆన్ లైన్లో నమోదు చేయుటకు కుటుంబ సభ్యుల నిర్ధారణ కావలసి ఉందని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ జానిమియా తెలిపారు. బుధవారం మండలంలోని తాటికల్, తేట్టేకుంట గ్రామాలలో ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న అడవి బొల్లారం, నెల్లిబండ, 30 న ఓగోడు, వల్లభాపురం, 31న మండలాపురం, సెప్టెంబర్ 2న చందంపల్లి, 3 న చందుపట్ల, 4న గోరింకలపల్లి, 5న పాలెం, 6 న నోముల, 9 న మర్రూరు, 10 న పాలెం, నోముల, 11 న మంగళపల్లి, 12న కడపర్తి, 13న నకిరేకల్ గ్రామాలలో ఆన్ లైన్ నమోదు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. షెడ్యూల్ ప్రకటించిన తేదీల్లో ఆయా గ్రామాలలో సంబంధిత కుటుంబ సభ్యులు అందరు అందుబాటులో ఉండాలన్నారు. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, కుటుంబ సభ్యుల నిర్ధారణ ధ్రువీకరణ పత్రాన్ని వ్యవసాయ అధికారికి అందజేయాలని సూచించారు. పంట రుణం తీసుకున్న రైతు కుటుంబంలోని సభ్యులందరూ విడుదల చేసిన షెడ్యూల్ రోజు గ్రామంలో అందుబాటులో ఉండాలన్నారు. వ్యవసాయ అధికారి ఆ కుటుంబ సభ్యుల యొక్క ఫోటోను యాప్ లో పొందుపరచడం, డిక్లరేషన్ కూడా ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. నకిరేకల్ మండల పరిధిలో 1450 మంది రైతు కుటుంబాలను నిర్ధారణ చేయాల్సి ఉన్నందున రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హిదయతుల్లా, విక్రమ్, రైతులు పాల్గొన్నారు.

తడి,పొడి చెత్త వ్యర్థాలతో సేంద్రీయ ఎరువులు తయారు చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట



తడి ,పొడి చెత్త వ్యర్దాలతో సేంద్రియ ఎరువును వేగంగా తయారుచేయాలనీ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం స్థానిక జమున నగర్‌లోని డంపింగ్ యార్డ్ కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. మున్సిపాల్టీ లో సేకరించిన వ్యర్థ పదార్థాలతో తడి, పొడి చెత్తలను వేరు చేసి వాటితో సేంద్రియ ఎరువులను ఎక్కువ మొత్తంలో తయారు చేసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ప్లాస్టిక్ వ్యర్దాలతో రిసైకిలింగ్ చేసుకొని ఆదాయాన్ని సృష్టించుకోవాలని కమిషనర్‌కు సూచించారు. రోజు వారి చెత్త సేకరణ వివరాలను నమోదు చేసుకొని దాని ఆధారంగా వేగంగా సేంద్రియ ఎరువు తయారు చేసుకునే విధంగా ప్రయత్నించాలన్నారు.అంతకు ముందు వీధి కుక్కల నియంత్రణలో భాగంగా జమున నగర్‌లోని డాగ్ కంట్రోల్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. ప్రజలు భయపడకుండా ఉండటానికి, కుక్కల నియంత్రణకు, వీధి కుక్కలను తీసుకొచ్చి వాటికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయాలని పేర్కొన్నారు. వాటికి సరైన ఆహారం అందించాలన్నారు. వారం అనంతరం కుక్కలను వదిలి వేయాలని పేర్కొన్నారు. షెడ్‌ని పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాల్వకు నీటిని విడుదల చేయాలని నిరసన

నవ తెలంగాణ- చివ్వెంల



ఎస్సారెస్పీ వరద కాల్వ ద్వారా పంట పొలాలకు సాగునీటిని అందించాలని, కండ్ల ముందే పంటలు ఎండిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని గ్రామీణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు కొనకంచి వీరభద్రయ్య అన్నారు. ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీటిని విడుదల చేసి పంట పొలాలకు సాగునీటిని అందించాలని మండలంలోని మొగ్గయ్యగూడెం గ్రామంలో రైతులతో కలిసి ఎస్సారెస్పీ కాల్వలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మాయమాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రైతులను మోసం చేస్తుందని మండిపడ్డారు. కాల్వ వస్తుందనే ఆశతో నాట్లు వేశామని, ఇప్పుడు నీరు ఇవ్వకుంటే రైతులకు ఎకరాకి రూ. 25 వేల నష్టం వాటిల్లితుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. శ్రీరాంసాగర్ రిజర్వాయర్ నిండా నీళ్లు నిల్వ ఉన్నా సాగునీరు విడుదల ఎందుకు చేయడం లేదని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సాగుచేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. అధికారులకు ఎన్నిసార్లు మెరపెట్టుకున్నా కనికరం చూపిస్తలేరని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల కోసం పెట్టిన పెట్టుబడులు భారంగా మారాయన్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి పంట పొలాలలకు సాగు నీరు అందివ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఓ జిల్లా కార్యదర్శి భాషిపంగు సునీల్, అనంతుల యల్లయ్య, వెంకన్న, ఉప్పలయ్య, వెంకటనర్సు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

తోటి కార్మికుడికి ఆర్థిక సాయం ..

- పనులు చేయించుకుంటారే తప్ప ప్రాణాలు పోతుంటే పట్టించుకోరా...
- సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల.. ముత్యాలు

నవతెలంగాణ -మునుగోడు



తోటి గ్రామపంచాయతీ కార్మికుడికి ఆర్థిక సాయం అందజేసిన సంఘటన మునుగోడు మండలంలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళ్తే మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన సింగపంగా రాములు గత కొన్ని నీళ్లగా గ్రామపంచాయతీ కార్మికుడిగా పని చేస్తూ ఇటీవల ప్రమాదవశాత్తు అనారోగ్యానికి గురై నలగొండ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో తెలుసుకున్న చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తోటి కార్మికులు తల వంతుగా ఆర్థిక సహాయాన్ని జమచేసి వైద్య సేవలు పొందుతున్న రాములు కు బుధవారం మునుగోడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులు సిఐటియు నాయకులతో కలిసి ఆసుపత్రిలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల్ని పరామర్శించి 9 వేల నగదును బాధితుడుని పరామర్శించి బాధితుడు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటి మండల కన్వీనర్ వరుకుప్పల ముత్యాల మాట్లాడుతూ రెక్క ఆడితే తప్ప డొక్కానిండాని గ్రామపంచాయతీ కార్మికులు అనారోగ్య సమస్య వస్తే ఆదుకునే నాథుడు లేక అవస్థలు పడుతున్నారని అన్నారు . సంవత్సరాల తరబడి నుండి గ్రామంలో పారిశుద్ధ పనులు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పనులు చేయించుకుంటున్నారే తప్ప కార్మికులను పట్టించుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయని మండిపడ్డారు. గ్రామపంచాయతీ కార్మికులకు అనారోగ్య సమస్య వస్తే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించి వైద్య సేవలు అందించే విధంగా ఆరోగ్య భద్రత కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎర్రగోని లింగయ్య, కోశాధికారి నందిపాటి జలంధర్, ఎర్ర అరుణ వంపు యాదయ్య అధ్యక్షులు రెడ్డి మల్ల యాదగిరి సంపూర్ణ పెద్దమ్మ పావని లక్ష్మీ సత్యనారాయణ లింగయ్య సుజాత ఉన్నారు.

మేథో సంపత్తికి ఇంజనీరింగ్ విద్యార్థులు చక్కని ఉదాహరణ

- ఎంజి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

భారత మేథో సంపత్తికి ఇంజనీరింగ్ విద్యార్థులు చక్కని ఉదాహరణ అని ఎంజి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి. పేర్కొన్నారు. బుధవారం ఎంజీయూలోని ఇంజనీరింగ్ కళాశాల లో నూతనంగా ప్రవేశం మొదటి సంవత్సరం విద్యార్థులకు బుధవారం సిహెచ్ సుధారాణి అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధాసక్తులతో అందుబాటులో ఉన్న సదుపాయాలను వినియోగించుకోవాలన్నారు. అనంతరం వివిధ శాఖ అధిపతులు, అధికారులు వారి యొక్క కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు.కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు ల్యాబ్, హాస్టల్ సదుపాయాలు, పరీక్ష విధి విధానాలు, వంటి అంశాలపై అధ్యాపకులు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ సేవలపై డా మద్దిలేటి, ఉపాధి అవకాశాలు మరియు ప్లేస్మెంట్స్ పై డా ప్రశాంతి, విద్యార్థి కేంద్ర బోధనపై డీన్ ఆచార్య రేఖ, స్పోర్ట్స్ పై డా హరీష్ కుమార్ విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు లైబ్రరీ, కళాశాల క్షేత్ర పర్యటనలో అందుబాటులో ఉన్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్ సుధారాణి, డీన్ ఆచార్య రేఖ, డా వై ప్రశాంతి, డా మద్దిలేటి, డా విజయ్ కుమార్, డా రామచంద్రుడు, అశ్విని తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజమే

- మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని, వారు ఎక్కడ పనిచేసినా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. ఇటీవల మున్సిపల్ కార్యాలయం నుండి బదిలీ అయిన ఉద్యోగులకు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది,అధికారులు నీటి సరఫరా, ఎలెక్ట్రికల్ ,మున్సిపల్ కాంట్రాక్టర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా బదిలీ అయిన మున్సిపల్ ఇఇ జికెడి ప్రసాద్ ఎఇ వరుణ్ కుమార్, సుమంత్ ఎఇ, రాజిరెడ్డి టివొ, శేఖర్ టివొ, జూనియర్ అసిస్టెంట్‌లు అజుముద్దిన్, లలిత, శాంతమ్మ బిల్ కలెక్టర్, పిడమర్తి ప్రసాద్ ఆఫీస్ సబార్డినేట్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.బదిలీ అయిన ఉద్యోగులు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్, ఇఇ మేళ్లచెర్వు కిరణ్, కాంగ్రెస్ కౌన్సిలర్, ఫ్లోర్ లిడర్ కక్కిరేణి శ్రీనివాస్ ,తాయెర్ పాషా , మాలోత్ కమల చంద్రు నాయక్ ,స్వరూప రాణి , డిఇ సత్యారావు, ఆర్వో కళ్యాణి, సీనియర్ అసిస్టెంట్ ఎస్ మాధవి, గౌసుద్దిన్, ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్, మనోజ్, కాంట్రాక్టర్ లు సయ్యద్ జలీల్ పాషా, బత్తుల సురేష్, మొత్కూరి సందీప్, దాసరి కిరణ్, యూసుఫ్ ఖాన్, శివరాత్రి రవి, బాబు రావు, శివరాత్రి కృష్ణయ్య, గోలి అంజయ్య, కె. రాంబాబు, కన్నెబోయిన మహేష్, ఎండి ఆరీఫ్, అశోక్, ఎస్ డి రహమాన్ ,పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ఆడపిల్ల అని బాధ పడొద్దు

- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రానున్న రోజులలో ఆడపిల్లలకే ప్రాధాన్యత ఉంటుందని నల్గొండ జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆ సమయంలో కాన్పుల థియేటర్ సమీపంలో నవజాత శిశువు (ఆడ శిశువు) జన్మించిందని మహిళా రోధిస్తున్న దృశ్యం కలెక్టర్ కంటపడింది. వెంటనే ఆమె వద్దకు వెళ్లి ఆమె బాధ పడుతున్న విషయాన్ని తెలుసుకోగా సార్ తమ కూతురికి మొదటి సంతానం కూతురు కాగా రెండో కాన్పులో సైతం ఒక గంట ముందు ఆడ శిశువు పుట్టిందని బాధతో కంటతడి పెట్టి ఈ విషయం కలెక్టర్ కు తెలియజేసింది. నవజాత శిశువును చేతుల్లో తీసు కొన్న కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్ల జన్మించిందని బాధ పడకండి. ఆడపిల్లలే ఇంటికి మహాలక్ష్మి అన్నారు. నాకు ఇద్దరు అమ్మాయిలు అని ... అమ్మాయిలకు మంచి చదువు చదివించండి పెళ్లి వయస్సు నాటికి అమ్మాయిలకు (డిమాండ్) ప్రాధాన్యత ఉంటుంది అని నచ్చజెప్పి వారిని ఓదార్చారు. అప్పటివరకు కంటతడి పెట్టిన ఆమె నవ్వుతూ కలెక్టర్ చేతుల్లో ఉన్న నవజాత శిశువుని సంతోషంగా తమ చేతుల్లోకి తీసుకోవడం జరిగింది. నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన మమతకు రెండో కానుపులో ఆడ శిశువుకు జన్మనిచ్చింది. కలెక్టర్ వెంట మిర్యాలగూడ ఆర్డీవో జి శ్రీనివాసరావు, ఆర్ఎంఓ ప్రజ్ఞా రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

ముగిసిన ఏఐఎస్ఎఫ్ కబడ్డీ క్రీడలు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాల సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాగార్జున సాగర్ డివిజన్ సమితి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన బాల, బాలికల కబడ్డీ క్రీడా పోటీలు ముగిశాయి. ఏఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ శోభన్ బాబు ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. మండలంలో ఐదు జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలవిద్యార్థులు,ఆశ్రమ పాఠశాల, నాలుగు ప్రయివేట్ పాఠశాలలనుంచి 18 బాలుర, బాలికల జట్లు పోటీలో పాల్గొన్నాయి.ఉత్కాంట భరింతంగా సాగిన ఈపోటీలలో బాలుర సెమీ ఫైనల్ మ్యాచ్ శాంతినికేతన్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ పాఠశాల జట్లు మధ్యపోటీ ఉత్కాంట భారీతంగా సాగింది.. అందులో పులిచర్ల జట్టు ఒక్క పాయింట్ తో విజయం సాధించింది.ఈ పోటీలలో బాలుర విభాగంలో పులిచర్ల జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రథమ, శాంతినికేతన్ ద్వితీయ స్థానం దక్కించు కున్నాయి. బాలికల విభాగంలో ప్రథమ స్థానం పులిచర్ల జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల, ద్వితీయ బహుమతి న్యూకిడ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు.వీరికి మండల విద్యాధికారికి తరి రాము ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీ కృష్ణ, అధ్యక్షులు వలమల ఆంజనేయులు, ఉపాధ్యాక్షులు రమావత్ శోభన్ బాబు శీల్డులు అంద జేశారు.శీల్డు దాతలు నడ్డి ఆంజనేయులు,ఆయాపాఠశాలల ఉపాధ్యాయులు సుదర్శన్, రామాంజిరెడ్డి, పీఈటీలు శోభారాణి, యమున,శివరాం,మురళీ, లెనిన్‌లు పాల్గొన్నారు.

జీతాలను పెంచి ఇచ్చేవరకు సమ్మె

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



సమస్యలు పరిష్కరించి, జీతాలను పెంచి ఇచ్చేవరకు సమ్మె చేస్తామని నల్లగొండ మెడికల్ కళాశాలని శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది పేర్కొన్నారు. జీతాలను పెంచి ఇవ్వాలని కోరుతూ నల్లగొండ మెడికల్ కళాశాల ఎదుట శానిటేషన్ సిబ్బంది సెక్యూరిటీ గార్డ్ లు గురువారం సమ్మె చేశారు. ఈ సందర్భంగా పలువురు శానిటేషన్ సిబ్బంది సెక్యూరిటీ గార్డ్స్ మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా జీతాలు రావడంలేదని పేర్కొన్నారు. 2019 నుంచి పనిచేస్తున్నామని ఎ నెల కూడా సక్రమంగా జీతాలు ఇచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని మెడికల్ కళాశాలలో కాంట్రాక్టర్లను మార్చి 15,600 జీతం ఇస్తున్నారని కేవలం నల్లగొండలో మాత్రమే 11500 జీతం ఇస్తున్నారని ఆరోపించారు. ఇదే విషయాన్ని గతంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కు, జిల్లా కలెక్టర్ కు, జిల్లా మంత్రికి విన్నవించిన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన చెందారు. కాంట్రాక్టర్ ను మార్చి జీతాలను పెంచి ఇచ్చేవరకు సమ్మె చేస్తామని స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాజు, అండాలు, కరుణ, అన్నపూర్ణ, తాహెరా, మంగమ్మ ప్రశాంత్, కనకమహాలక్ష్మి, కవిత పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలని నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-దేవరకొండ

ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పీఏ పల్లి మండల కేంద్రంలో రుణమాఫీ వర్తించని రైతులతో ఆనంద్ మాట్లాడుతూ ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు మాఫీ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలు చేయాలన్నారు. రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ నేడు కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టి ధర్నా లో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 567 అనేక నిబంధనలు విధించడం వల్ల రైతులకు రుణమాఫీ పొందలేని పరిస్థితి ఉందన్నారు. కొంతమందికి రుణమాఫీ అయినా కొత్త రుణాలు మంజూరు కాక మరికొందరు గత ప్రభుత్వంలో రుణమాఫీ కాక వ్యవసాయ పనులు వదిలేసి బ్యాంకు అధికారుల చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట వెంకటయ్య పాల్గొన్నారు.

'కుట్రలో భాగమే కవిత అరెస్టు'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీఆర్ఎస్ పార్టీని అనగదొక్కాలనే కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు జరిగిందని, అలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత జైలు నుండి విడుదల సందర్భంగా ఆమె స్పందించారు. కేంద్రం ఎంత వేధించినా, భయపెట్టినా, ఎదిరించి న్యాయ పోరాటం కవిత చేసిందన్నారు. న్యాయం బ్రతికిందని, కోర్ట్ బెయిల్ మంజూరు చేయడం హర్షణీయమాని చెప్పారు. ఫైనల్ జడ్జిమెంట్ లో కూడా కవిత కడిగినా ముత్యంలా నిలుస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు.అసలు మద్యం స్కామ్ జరగనేలేదని, బి ఆర్ ఎస్ ,ఆప్, పార్టీలను లొంగదీసుకోవాలని బీజేపీ ఆడిన నాటకం ఇదని, సునీత మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురువారం నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 7 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 9 గంటలకు నల్లగొండ చేరుకుంటారు. 9:30 గంటలకు మున్సిపల్ పార్క్ లో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కేంద్రంలోని బొట్టుగూడలో నూతనంగా ఏర్పాటు చేయనున్న కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ పాఠశాలకు శంకుస్థాపన చేస్తారు. 12:30 గంటలకు ఇతర కార్యక్రమాలలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు కనగల్ మండలం చిన్న మాదారం గ్రామంలో 33/11 కె వి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేస్తారు. 2:30 గంటలకు ఇటీవలే మరణించిన తిప్పర్తి కి చెందిన చిలుక శ్రీనివాస్ రెడ్డికి నివాళులర్పిస్తారు. మధ్యాహ్న 3 గంటలకు పానగల్ లోని ఉదయ సముద్రం రిజర్వాయర్ ను సందర్శించి ఏఎమ్ఆర్పి హై లెవెల్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ 37, 39, 40 ని పరిశీలిస్తారు. సాయంత్రమ 5 గటలకు తిరిగి హైదరాబాద్ వెళతారు.

రూ.10వేల ఆర్థిక సహాయం


నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన లక్ష్మణాపురం గ్రామానికి చెందిన బాణావత్ సైదులు బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ గట్టుపల్లి నర్సిరెడ్డి మృతుని నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి అంత్యక్రియల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గడ్డి వెంకటయ్య, సంజీవరెడ్డి, మల్లేష్, మల్లయ్య, ఈశ్వర్, శ్రీను, రమేష్, చిలకమ్మా జగదీష్, రాములు, చంటి, నాగు, నరేందర్, జగదీష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ హైడ్రా...కబ్జాదారుల్లో టెన్షన్

- జిల్లాలో మెజార్టీ చెరువుల ఆక్రమణలు
- ఆపరేషన్ హైడ్రా కోసం ఎదురు చూస్తున్న ప్రజలు
- హైడ్రా కావాలని సీఎంకు లెటర్స్ ఇచ్చిన ఎమ్మెల్యేలు వీరేశం, బీర్ల ఐలయ్య


సద్దుల చెరువు

ఆపరేషన్ హైడ్రా..!.. ఇప్పుడు ప్రతి ఒక్కరి నోట్లో నానుతున్న మాట. హైదరాబాద్ జంట నగరాల్లో చెరువుల ఫుల్ ట్యాంక్ లెవెల్ పరిధిలో నిర్మాణం పూర్తయిన, నిర్మాణంలో ఉన్న అనేక భవనాల సముదాయాలను కూల్చివేస్తున్న పరిణామాలపై అంతటా ఆసక్తి నెలకొంది. గత ప్రభుత్వాలకు భిన్నంగా రేవంత్ సర్కారు అధికార రాజకీయ ఒత్తిళ్లను పక్కనపెట్టి హైడ్రా యంత్రాంగానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన నేపథ్యంలో భారీ మొత్తంలో నిర్మించిన అపార్ట్మెంట్లు, షాపింగ్ కాంప్లెక్సులు, ఇతర బహుళ అంతస్తుల భవనాలను కూల్చివేస్తున్న ఘటనలు విస్తుగొలుపుతున్నాయి. అక్రమాలను ఇలా కూడా తొలగించవచ్చా..! అని గతంలో విన్నామే కానీ చూడలేదన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి యంత్రాంగమే మన వద్దకు వస్తే బాగుంటుందన్న అభిప్రాయాన్ని సైతం ప్రతి జిల్లాలో ప్రజలు వ్యక్త పరుస్తున్నారు

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట జిల్లాలోగత ప్రభుత్వాల పాలనలో అనేక చెరువులు పెద్ద మొత్తంలో కబ్జాలకు గురయ్యాయి. ప్రధానంగా జిల్లా వ్యాప్తంగా 1225 చెరువులు ఉన్నాయి. ఇందులో సూర్యాపేట,తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో 967 చెరువులు ఉన్నాయి. ముఖ్యంగా మున్సిపల్ కేంద్రాలుగా ఉన్న పలు పట్టణాల్లో చెరువుల కబ్జాలు భారీగా జరిగాయి. జిల్లాకు కేంద్రంగా ఉన్న సూర్యాపేటతో సహా తుంగతుర్తి, కోదాడ,హుజూర్ నగర్ పట్టణ కేంద్రాల్లో ఉన్న అనేక చెరువులు కబ్జాలకు గురై కుచించుకుపోయాయి. జిల్లా కేంద్రంలో 250 ఎకరాలకు పైగా ఉన్న సద్దుల చెరువు భారీగా కబ్జాకు గురైంది.అదేవిధంగా పట్టణంలో 240 ఎకరాల్లో ఉన్న పుల్లారెడ్డి చెర్వు,400 ఎకరాలకు పైగా ఉన్న నల్ల చెర్వులలో ఆక్రమణలతో అవి అనవాలు కోల్పోతున్నాయి. ఇదిగాక కోదాడలో ఉన్న పెద్ద చెరువు కూడా కబ్జాకు గురైనట్టు గత కొన్నేండ్లుగా ఆరోపణలు వస్తున్నాయి.గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ భూములు, చెరువులు అనేకం కబ్జాకు గురయ్యాయనే విషయం తెలిసిందే. అనేక చెరువులు నామ రూపాల్లేకుండా పోయి రియల్ వెంచర్ల దర్శనం ఇస్తున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో నాయకుల అండదండలతో బినామీలు వెంచర్లు ఏర్పాటు చేయడం ఒక విషయమైతే.....సొంతంగా స్థలాలను ఆక్రమించుకుని భవంతులు నిర్మించుకున్నారు. ప్రభుత్వ భూముల దగ్గర్లో రైతుల నుంచి ఎకరా, అరెకరం కొనుగోలు చేసి మిగతా ప్రభుత్వ భూమిని ఎకరాల కొద్ది ఆక్రమించుకుని దొంగ కాగితాలు ప్రిపేర్ చేసి ఆ కాగితాలతో తమకు అనుకూలంగా అన్ని అనుమతులు పొంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని రియల్ వెంచర్లు, బహుళ అంతస్తుల భవననిర్మాణాల్లో అక్రమార్కులకు వంతపాడిన అధికారులు మున్సిపల్ పరిధిలో ఇప్పటికీ ఉన్నారు. 'డబ్బు కొట్టు.. అనుమతులు పట్టు' అనే రీతిలో వీరి అక్రమాలు ఆ రోజుల్లో జోరుగా సాగాయి. ఇప్పటికీ అనేక మంది మున్సిపల్,రెవెన్యూ కార్యాలయాల్లో తిష్ట వేసి అక్రమాలకు సహకరిస్తుంటారనే ఆరోపణలు లేకపోలేదు.

సద్దుల చెరువు(మినీ ట్యాంక్ బండ్) ఆక్రమణలు

సూర్యాపేటలోని సద్దుల చెరువు, ఒకప్పుడు 250కు పైగా ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఇది నగరానికి నీటి వనరుగా, సేద్యం ,జలవ్యవస్థ కోసం ప్రధాన ఆధారంగా ఉండేది. ఒకప్పుడు సూర్యాపేట పట్టణానికి జీవనాడిగా, పర్యావరణ సమతుల్యంగా ఉన్న సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్‌గా మారింది. 250 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించిన ఈ చెరువు ఇప్పుడు అది ఆక్రమణలకు గురై కేవలం 150 ఎకరాల వరకు తగ్గిపోయింది. ఈ చెరువు పరిసర ప్రాంతాల్లో అనేక అక్రమ నిర్మాణాలు ఏర్పాటు చేశారు. చెరువుకు వంద మీటర్ల పరిధిలో నిర్మణాలు చేపట్టవద్దనే నిబంధనలు ఇక్కడ ఆటకెక్కాయి.దీంతో దీని పరిధిలో నివాస, వాణిజ్య ఇతర నిర్మాణాలు ఉన్నాయి. సద్దుల చెరువు ఒకప్పుడు ప్రజలకు తాగునీటి వనరుగా, వ్యవసాయ అవసరాలకు ఎంతో ముఖ్యమైనది. ఇది జనజీవనం, వ్యవసాయం, పర్యావరణానికి కీలకమైన చెరువుగా మారింది. ఈ చెరువులో నిండిన నీరు, సాగునీటి అవసరాలను తీరుస్తూ ప్రగతికి సాయం చేసేది. అయితే నగరీకరణతో పాటు ఆక్రమణలు కూడా పెరుగుతూ వచ్చాయి.

జిల్లాగా మారిన తర్వాత పట్టణం అభివృద్ధి చెందుతున్న కొద్దీ, రియల్ ఎస్టేట్ పరిశ్రమ ఈ ప్రాంతంలో విస్తరించి, చెరువు భూభాగాన్ని ఆక్రమణకు గురిచేస్తోంది. దీనివల్ల స్థానిక ప్రజలకు ఆర్థిక ప్రయోజనాలు లభిస్తున్నప్పటికీ, దీని పర్యావరణ, సామాజిక ఫలితాలు తీవ్రంగా ఉన్నాయి.ఈ క్రమంలో నే జిల్లా కేంద్రంలోని చెర్వులతో పాటు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో గల ప్రధాన చెరువుల ఆక్రమణలు జరిగాయి. ఎఫ్ఎల్టి,బఫర్ జోన్ పరిధిలో యథేచ్ఛగా ఆక్రమణ నిర్మాణాలు వెలిశాయి.ఈ చెర్వు ను రక్షించాలంటూ 3 జూలై 2018 రోజున తెలంగాన జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ నాయకత్వంలో సద్దలచెర్వులో జలదీక్ష చేసి నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వ శాఖలు అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టినా అవి సరైన విధంగా అమలు కాకపోవడం వల్ల ఆక్రమణలు కొనసాగుతూనే ఉన్నాయి. పట్టణాలతో పాటు కొన్ని మండల కేంద్రాల్లోనూ భారీగా చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. భవిష్యత్ తరాలకు బహుళ ప్రయోజనాలు అందించే చెరువుల పరిరక్షణ జరగాలంటే ఇలాంటి కఠిన చట్టాలతో కూడిన హైడ్రా లాంటి సంస్థలకు అధికారం ఇవ్వాలని జిల్లా వాసులు డిమాండ్ చేస్తున్నారు.ఆపరేషన్ హైడ్రా చేస్తున్న అక్రమ కట్టడాల కూల్చివేత నేపథ్యంలో జిల్లా కేంద్రంలో చెరువుల కబ్జాలు మరోసారి తెరపైకి వస్తున్నాయి. అలాంటి కార్యక్రమాన్ని చేపడితే జిల్లా కేంద్రంలో చెరువులు, శిఖం భూములు, నాలాలు ఆక్రమించుకుని నిర్మించుకున్నావారు వివిధ కారణాలతో నాడు హ్యాపీగా ఉన్నా.. హైడ్రా కారణంగా నేడు వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నట్లు తెలుస్తుంది.

హైడ్రా లాంటి బుల్డోజర్ రావాలి...
ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య.

తమ నియోజకవర్గాలైన నకిరేకల్,ఆలేరు ప్రాంతాల్లో చెర్వులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన ఆక్రమణలను తొలగించాలంటే హైదరాబాద్‌లో జరుగుతున్న ఆపరేషన్ హైడ్రా లాంటి బుల్డోజర్ నియోజకవర్గాలకు తీసుకురావాలని ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బీర్ల ఐలయ్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లెటర్స్ రాశారు.



నేడు కొలనుపాకకు గవర్నర్ రాక

- ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కలెక్టర్ హనుమంత కే జెండాగే

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవశర్మ గురువారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జైన దేవాలయం, సోమేశ్వరాలయాన్ని, వీరనారాయణ స్వామి ఆలయం సందర్శించనున్న నేపథ్యంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గవర్నర్ వెళ్లే రోడ్డును ఇరువైపుల చెట్లను తొలగిస్తున్న పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వారికి సలహాలు సూచనలు చేశారు. జైన దేవాలయం వద్ద జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండాగే ఆర్డీవో అమరేందర్ రెడ్డి, ఆలేరు తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాదులు, జైన దేవాలయ మేనేజర్ ప్రకాష్ జైన్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. గవర్నర్ వరంగల్ నుండి జనగామ చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. భోజనం అనంతరం జనగామ నుండి నేరుగా బచ్చన్నపేట మండల కేంద్రం మీదుగా, జైన దేవాలయానికి రెండు గంటల సమయంలో రానున్నారు. సోమేశ్వరాలయం, వీరనారాయణ స్వామి దేవాలయం సందర్శిస్తారు. అనంతరం జిల్లా కేంద్రంలోని స్వర్ణ గిరి దర్శించుకుంటారు. దర్శనానంతరం కలెక్టరేట్ చేరుకొని జిల్లా అధికారుల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. మొట్టమొదటిసారిగా గవర్నర్ రాకతో సందర్భంగా అన్ని ఏర్పాట్లు జిల్లా అధికారులు చేస్తున్నారు. అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరగాలని అధికారులను జిల్లా కలెక్టర్ హనుమంతుకే జెండాగే ఆదేశించారు. ఏసీబీ రమేష్ కుమార్, సిఐ కొండలరావు, ఎస్సై ఇన్చార్జ్ ఎస్సై నవీన్ కుమార్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. గవర్నర్ రాక సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నారు.



వ్యాక్సిన్‌లపై విస్తృత అవగాహన కల్పించాలి

- జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కే రామకృష్ణ

నవతెలంగాణ-బీబీనగర్

ప్రజల్లో వివిధ రకాల వ్యాక్సిన్‌లపై విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ వైద్య అధికారులకు సూచించారు. బుధవారం బీబీనగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు, సందర్భంగా ఆసుపత్రిలోని పలు రికార్డులను, వ్యాక్సిన్ వివరాలను, వ్యాక్సిన్ నిల్వలా గురించి ఫార్మసిస్టును అడిగి తెలుసుకున్నారు, అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాఘవాపురం సబ్ సెంటర్ ను సందర్శించి పని తీరును పరిశీలించినారు అలాగే గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సందర్శించి రక్తహీనత పౌష్టికాహార లోపం గర్భిణీ మహిళలకు పలు రకాల సూచనలు సలహాలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసవం కోసం తర్ఫీదైన నైపుణ్యం కలిగిన గైనకాలజిస్టులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు, కావున గర్భిణీ లు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు ,వైద్య సేవలను మరింతగా విస్తరించాలని సిబ్బందికి సూచించారు. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల ఫలితంగా జ్వరం కేసులు ఎక్కువ మొత్తంలో నమోదవుతున్న తరనంలో సిబ్బంది ఫీవర్ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతు అధికారిని డాక్టర్ మౌనిక, సిబ్బంది ఆరోగ్యమ,ఏఎన్ఎంలు సరోజ, ఉష ,ఆశాలు ,అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో ఉన్న పేదలకు అండగా ఉంటా

- రియల్టర్, కాంగ్రెస్ మండల నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్

నవతెలంగాణ-మునుగోడు

ఆపదలో ఉన్న పేద ప్రజలకు అండగా ఉంటానని మునుగోడు మండల కేంద్రానికి చెందిన రియల్టర్, కాంగ్రెస్ మండల నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్ అన్నారు . నల్గొండ మండలంలోని నర్సింగ్ బట్ల గ్రామానికి చెందిన మహేశ్వరం యాదయ్య (42) పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. బుధవారం యాదయ్య భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు కుటుంబాన్ని పరామర్శించి పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు . ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి విద్యా , వైద్య పరంగా ఎలాంటి సమస్య ఉన్న అండగా ఉండి ఆదుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో నీరుడు రాజారామ్, రాసమల్ల అశోక్ , బొల్లు సైదులు , సంకు సంపత్ కుమార్ , జంగిలి వెంకటేశ్వర్లు , మహేశ్వరం రమేష్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మృతి

నవతెలంగాణ-గుండాల

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డా కే సురేష్‌కుమార్ బుధవారం సికింద్రాబాద్ యశోదా హాస్పటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన గత రెండు రోజులుగా డెంగ్యూ జ్వరంతో హాస్పటల్‌లో చేరగా పరిస్థితి విషమించడంతో మరణించారు. ఆయన గత 10 సంవత్సరాలుగా మోడల్ స్కూల్ లో విద్యార్థులకు సేవలందిస్తూ పలువురి విద్యార్థులను ఉన్నత స్థాయిలలో నిలిపారు. మరణ వార్త తెలుసుకున్న విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన అంత్యక్రియలు సొంత గ్రామమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నూజివీడులో గురువారం నిర్వహించనున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.



కుటుంబ సభ్యుల నిర్ధారణకు రైతులు అందుబాటులో ఉండాలి

- ఏవో బి పురుషోత్తం

నవతెలంగాణ-కేతపల్లి

పంట రుణమాఫీ 2024 కు సంబంధించి కుటుంబ సభ్యుల నిర్ధారణ కావలసి ఉన్నది అని చూపిస్తున్న రైతుల కుటుంబ సభ్యులందరూ అధికారులకు అందుబాటులో ఉండాలని బుధవారం మండల వ్యవసాయ అధికారి బీ పురుషోత్తం అన్నారు. కొర్లపాడు, కొండ కింద గూడెం గ్రామాలలో పర్యటించి రైతుల వివరాలను సేకరించారు. రుణమాఫీ రైతు భరోసా యాప్ నందు వారి యొక్క వివరాలను పొందుపరచడం కోసం రైతులు వ్యవసాయ అధికారులు షెడ్యూల్ ప్రకటించిన తేదీల్లో గ్రామంలో సంబంధిత కుటుంబ సభ్యులు అందరు అందుబాటులో ఉండాలని చెప్పారు . మండల పరిధిలో 308 మంది రైతు కుటుంబాల యొక్క నిర్ధారణ చేయాల్సి ఉందని, రైతులు సహకరించి అందరి వారి యొక్క కుటుంబాలని ఆన్లైన్ యాప్ నందు నమోదు చేసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఏఇఓ లు నాగరాజు, బాలరాజు,రైతులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 2న కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-నల్గొండ క్లాక్‌టవర్



మోడీ పాలనలో పెరుగుతున్న నిత్యావసర వస్తుల ధరలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 2న సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడోసారి పూర్తి స్థాయిలో మెజార్టీ రాకపోయినప్పటికి గత విధానాలే అవలంభిస్తూన్నదని ఆరోపించారు. కేవలం సంపన్న వర్గాలకే మేలు జరిగే విధంగా వ్యవహరిస్తున్నారు ఈ సమావేశానికి ఉజ్జిని యాదగిరిరావు అధ్యక్షత వహించగా జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి,లోడంగి శ్రావణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి,బొడ్డుపల్లి వెంకటరమణ, బలుగూరి నరసింహ, బంటు వెంకటేశ్వర్లు. గురజా రామచంద్రం,ఆర్ అంజయ్య చారి, టి వెంకటేశ్వర్లు నల్పరాజు రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రీషియన్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చిట్యాల

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషన్లు బుధవారం డిప్యూటీ తహసిల్దార్ బి విజయ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బరాల స్వామి మాట్లాడుతూ మండల కేంద్రంలో సంఘం భవనానికి వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణం కోసం సహాయం చేయాలని, యాక్సిడెంట్ బెనిఫిట్స్ పెంచాలని తదితర డిమాండ్లను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు ఖమ్మంపాటి నరసింహ, గౌరవాధ్యక్షులు బెల్లి యాదయ్య, తాడూరు చంద్రం ,కడారి వెంకన్న , కొసనం శేఖర్ ,చింత అశోక్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వంతో..
రాష్ట్రంలో అంధకారం

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంధకారం దాపరించిందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఘాటుగా విమర్శించారు. బుధవారం మండల పరిధిలోని అల్వాల్ పురం గ్రామ శివారులో గల మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలను మభ్యపెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని, ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కావస్తున్న అభివృద్ధి మాత్రం శూన్యమని అన్నారు. రుణమాఫీ ఈనెల 15వ తారీకు తో మూడు విడుతలగా పూర్తయిందని, ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కేవలం 30 నుండి 35 శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. గ్రామాలలో పదుల సంఖ్యలో రుణమాఫీ కానీ లబ్ధిదారులు ఉన్నారని పేర్కొన్నారు. మరి వారికి ఎప్పుడు రుణమాఫీ చేస్తారు అనే ప్రశ్నకు ఏ అధికారి నుండి సమాధానం లేదన్నారు. జిల్లా కలెక్టర్ వద్దనే కొంతమంది లబ్ధిదారులకు రుణమాఫీ ఎందుకు కాలేదు అనే సమాచారం లేదంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. లోపాలను ప్రజలు ప్రశ్నిస్తారనే.. ప్రజల దృష్టిని పక్కదారి మళ్లించేందుకు హైడ్రాను తెరపైకి తీసుకువచ్చారని, హైడ్రాని మేము స్వాగతిస్తున్నామని, కానీ హైడ్రా నిష్పక్షపాతంగా పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి కోమటి వెంకటరెడ్డి ఉన్నప్పటికీ పోలీసు బలగాలను కాపలా పెట్టి మరి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన సొంత జిల్లా ఖమ్మంకు నీటిని తరలిస్తున్నప్పటికీ మంత్రులు మౌనంగా ఉన్నారన్నారు. కోదాడ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోయారు. మంత్రి,ఎమ్మెల్యే ప్రజలకు ఇక్కడ అందుబాటులో ఎప్పుడూ ఉండరనిఏదైనా పని కావాలంటే హైదరాబాద్ పరిగెత్తాలని, అధికారులు రివ్యూ మీటింగులకు కూడా హైదరాబాద్ వెళ్లి రావాలి. కోదాడ పాలన హైదరాబాదు నుండి కొనసాగుతుందని వారన్నారు. ప్రభుత్వ తీరును ప్రశ్నించిన, సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టిన మా పార్టీ నాయకులపై కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తున్నారని, ప్రతి విషయం నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని తప్పనిసరిగా సరైన బుద్ధి చెబుతారని వారు అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎస్కె నయీమ్, అనంతగిరి మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి, చిలుకూరు మండల అధ్యక్షులు జానకి రామాచారి, ప్రధాన కార్యదర్శి అంబాల రాంబాబు గౌడ్, పైడిమర్రి సత్తిబాబు, ఉపేందర్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రుణమాఫీ నిర్ధారణ యాప్ ద్వారా ఇంటింటి సర్వే

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రుణమాఫీకి సంబంధించిన రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ ప్రత్యేక యాప్ ద్వారా బుధవారం మండలంలోని తుంగపాడు గ్రామంలో ఇంటింటి సర్వే చేసి వివరాలు అప్‌డేట్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏవో సైదానాయక్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి రెవెన్యూ గ్రామాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రుణమాఫీకి సంబంధించి రైతు కుటుంబసభ్యుల వివరాలను ధృవీకరణ పత్రాలతో పూర్తి చేసి వారి కుటుంబసభ్యుల ఆధార్‌కార్డు, జీరాక్స్‌లు జతపరిచి కార్యదర్శిచే ధృవీకరరించబడిన దరఖాస్తులను ప్రత్యేక యాప్ ద్వారా వారి ఫోటోలు, దరఖాస్తులను అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో షఫి, హిమబిందు, చెన్నారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు డీఏలను వెంటనే ప్రకటించాలి

నవ తెలంగాణ- కొండమల్లేపల్లి

పెండింగ్ లో ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగుల ఉపాధ్యాయుల ఐదు రకాల డీఏలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ బక్కా శ్రీనివాస్ ఆచారి అన్నారు. బుధవారం మండల టీఎస్ యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉన్నటువంటి పలు ప్రభుత్వ పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు డిఏలను



ప్రకటించకపోవడంతో తీవ్రమైనటువంటి నిరాశతో ఎదురుచూస్తున్నారని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా దృష్టిలో పెట్టుకొని వెంటనే ఉద్యోగులకు డిఎల ను ఎప్పటికప్పుడు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు చేపూరి సంజీవ్ కుమార్, గనిమల్ల శ్రీరాములు, జిల్లా నాయకులు ఎస్ భాను ప్రకాష్, ఎం. జనార్ధన్ రెడ్డి, గోవర్ధన్ రావు, చిన్న ముత్యాలు, నజీరుద్దీన్, కే. నరేందర్, డి. కోటయ్య, జి .రవి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైడ్రాను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హైదరాబాదులో హైడ్రాను ఏర్పాటు చేసి చెరువులు కుంటలు నాళాల ఆక్రమణలను తొలగించిన విధంగానే హుజూర్నగర్‌లో కూడా హైడ్రాను ఏర్పాటుచేసి మునిసిపాలిటీ ఆశ్రమం కాపాడాలని ఓయూ జేఏసీ నాయకులు సోమ గాని నరేందర్ గౌడ్ ప్రజా కళాకారుడు బాదే నరసయ్య అన్నారు. పట్టణంలో కోట్లాది రూపాయల విలువైన మున్సిపాలిటీ స్థలాలను ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకొని ఇల్లు మరియు వ్యాపారపరమైన దుకాణాలను ఏర్పాటు చేసుకున్నప్పటికీ మున్సిపాలిటీ అధికారులు మొద్దు నిద్ర వేయడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేసి విచారణ చేయాలన్నారు. అక్రమ ఆక్రమణలు తొలగించాలన్నారు ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ధారా మనోహర్ క్రాంతి చిన్న రామయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీకాని రైతుల సర్వే



నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పి.గణేష్ ఆధ్వర్యంలో రుణమాఫీ కానీ రైతుల వివరాల కోసం కుటుంబ నిర్ధారణలో భాగంగా ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఈ మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశానుసారం కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తున్నామని రైతులెవరు కార్యాలయంకు రావద్దన్నారు.. ఆయన వెంట నేరెళ్ల సత్యం రైతులు అన్నపూర్ణ కాంతారావు చంద్రకళ మహేష్ పుల్లయ్య తదితరులు ఉన్నారు.

గ్రామంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తాం

నవతెలంగాణ-తుంగతుర్తి



అన్నారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అండెం ఫౌండేషన్ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఫౌండేషన్ డైరెక్టర్లు అండెం వెంకట్ రెడ్డి, బద్దం గౌతమ్ రెడ్డి అన్నారు. బుధవారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణం కోసం, అదే విధంగా ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి ఫౌండేషన్ ఫౌండర్ అండెం మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీతారాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు సోమయ్య, దేవేందర్, నరేందర్, లక్ష్మీరేణుక గ్రామస్తులు కుంట దయాకర్,ఉప్పలయ్య,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ప్రావీణ్య పరీక్ష పారదర్శకంగా జరపాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



కంప్యూటర్ ప్రావీణ్య పరీక్ష పారదర్శకంగా జరపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని యన్.ఐ.సి. సెంటర్ నందు జిల్లా లోని వివిధ శాఖలకు చెందిన జూనియర్ అసిస్టెంట్ లకు నిర్వహించిన కంప్యూటర్ ప్రావీణ్య పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ పరీక్షకు 54 మందికి గాను 38 మంది హాజరు అయ్యారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమం లో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, ఈ డి ఎం గఫార్,అర్షద్, లావణ్య, క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామస్థాయి కమిటీల ఏర్పాటు

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని రేవెల్లి, ఫకీర్ పురం, సుంకిశాల, బండ తిమ్మాపురం, రాజ్య తండా గ్రామాల్లో బుధవారం నాంపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ము నుగోడు శాసనసభ్యులు కో మటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొమ్ము బిక్షం, మలిగిరెడ్డి చంద్రారెడ్డి, నారాయణరెడ్డి, పానగంటి వెంకటయ్య, కలకొండ దుర్గయ్య, సందీప్, కిషన్, నేతల కొండల్, కసిరెడ్డి నరేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనలో అప్రమత్తంగా పని చేయాలి

- గంజాయి సరఫరా చేస్తే హిస్టరీ షీట్స్ నమోదు
- అలవాటుగా చేస్తే పిడి యాక్ట్ తప్పదు
- జిల్లా వ్యాప్తంగా కార్డన్ అండ్ సెర్చ్‌లు
- పెండింగ్ కేసుల పరిష్కారానికి సిబ్బంది ప్రణాళికతో పని చేయాలి
- విధుల నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచన
- సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పీ



నవతెలంగాణ-సూర్యాపేట

గంజాయి నిర్మూలనలో ఎప్పటికప్పుడు పోలీసులు అప్రమత్తంగా పని చేయాలని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన నెలవారి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు విధులు నిర్వహణలో వత్తిడి లేకుండా అప్రమత్తంగా పని చేయాలని కోరారు. గంజాయి కేసుల్లో ఉన్నవారిపై హిస్టరీ షీట్స్ నమోదు చేయాలని పేర్కొన్నారు. అలవాటుగా నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ పెట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు గంజాయి కేసుల్లో 65 మంది నేరస్తులపై పోలీస్ స్టేషన్స్ నందు హిస్టరీ షీట్స్ నమోదు చేశామని పేర్కొన్నారు. ప్రతి నెల మూడవ బుధవారం రోజున యాంటీ డ్రగ్స్ డే గా ప్రజలు, విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజల మెరుగైన భద్రత, రక్షణ కల్పించడం చేస్తున్నామని తెలిపారు.అక్రమ రవాణా అరికట్టడం, అనుమానాస్పద వ్యక్తుల గుర్తింపు, నేరాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా కార్డన్ అండ్ సెర్చ్ లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.పటిష్టమైన పెట్రోలింగ్, పోలీస్ బీట్స్ నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.క్షేత్రస్థాయి పోలీసు విధులపై ఇన్స్పెక్టర్స్,డిఎస్పీ లు పర్య వేక్షణ చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్స్ ను ఎల్లప్పుడు పరిశీలిస్తూ నివారణ చర్యలను తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రమాదాలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వ్యక్తిగత వివరాలను అపరిచితులకు తెలపవద్దని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన్ కల్పించాలని సైబర్ నేరాలపై ప్రణాళికతో పని చేయాలని పేర్కొన్నారు. వాహనాలు కడిషన్ లో ఉండాలని తెలిపారు.అనంతరం కేసుల నమోదు, పెండింగ్ కేసుల రికార్డ్స్ పరిశీలించారు. పెండింగ్ కేసుల త్వరితగతిన పరిష్కారానికి ప్రణాళికతో పని చేయాలని ఆదేశించారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఒత్తిడి లేకుండా పని చేయాలి కోరారు. ప్రజా ఫిర్యాదులపై, డయల్ 100 పిర్యాదులపై త్వరగా స్పందించాలన్నారు.సైబర్ మోసాల పట్ల ప్రజలను అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలతో, స్థానిక యువతతో మంచి సంభందాలు కొనసాగించాలని ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం వచ్చేలా సమాచార వనరులను బలోపేతం చేసుకోవాలని కోరారు.సోషల్ మీడియా లో ఎలాంటి వాటిపై పోస్టింగ్ లు పెడుతున్నారు, అసత్యాలు, రూమర్స్ ప్రచారం చేస్తున్నారనేదానిపై కూడా నిఘా ఉంచాలని ఆదేశించారు. కొత్త వ్యక్తుల కదలికలు గమనించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, జాతీయ రహదారి 65 వెంట ఉన్న గ్రామాల ప్రజల్లో రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, డిఎస్పీ లు రవి, శ్రీధర్ రెడ్డి, డి.సి.ఆర్.బి డిఎస్పీ మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ శ్రీనివాస రావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, యస్సై లు పాల్గొన్నారు.

నగదు బహుమతులను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా విద్యాధికారి అశోక్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

విద్యార్థులు నగదు బహుమతులను సద్వినియోగం చేసుకొని రాణించాలని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబంచిన విద్యార్థులకు ఏసిటి అసోసియేషన్ తెలంగాణ కానెర్రా సహకారంతో రూ.60 వేల నగదు బహుమతి బుధవారం ఆయన అందచేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు నగదు బహుమతులు ఇచ్చి ప్రోత్సహించడం అభినందించదగ్గ విషయమని, ఇలాంటి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకొని కష్టపడి చదివి భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఏసీటీ తెలంగాణ అసోసియేషన్ లోని కార్యవర్గ సభ్యులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మల్లారెడ్డి, మండల విద్యాధికారి నకిరేకంటి రవి, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ అనుములపురి శ్రీనయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దంతాల వాణి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐపీ కార్యక్రమంతో విద్యార్థుల అభివృద్ధి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం విద్యార్థుల అభివృద్ధికి దోహదపడుతుందని మండల నోడల్ అధికారిఆర్.మంగ్యానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని జప్తివీరప్పగూడెం జడ్పీహెచ్ఎస్, వెంకటాద్రిపాలెంలోని ప్రాథమికొన్నత పాఠశాలలో ఎల్ఐపీ అమలవుతున్న తీరును, తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధన విధానాన్ని పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులు ఏ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేక దృష్టిసారించి వారికి ప్రత్యేక దృష్టిలో బోధించాన్నారు. బోధనోపకరణాలను ఉపయోగించి పాఠ్యాంశాలను బోధించినట్లయితే విద్యార్థులు త్వరగా విషయాన్ని గ్రహించగల్లుగారని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శిరీష, ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, దామోదర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి. శ్రీనివాస్‌రెడ్డి, బలరాం, చంద్రకళ, రవి తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని గొల్లగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పేద ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి మాధగోని నరసన్న

నవతెలంగాణ-చండూరు

భారత కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ, పేద ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడుకామ్రేడ్ మాధగోని నరసన్న అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య అన్నారు. మాధగోని నరసన్న 25వ వర్థంతి సందర్భంగా చండూరు మండలం బంగారిగడ్డ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న ఆయన స్థూపానికి జిల్లా కార్య వర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, మండల పార్టీ కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ లు పార్టీ నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు బోయపల్లి జంగయ్య, బిక్షమయ్య, మాజీ జెడ్పిటిసి మాధగోని విజయలక్ష్మి, తిప్పర్తి రాములు, దోటి వెంకన్న, బండమీది వెంకటేశం, గంట రమేష్, సిహెచ్ ఉషయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీచర్‌కు సన్మానం

నవతెలంగాణ -చిట్యాల

చిట్యాల ప్రాథమిక పాఠశాలలో పనిచేసి పదోన్నతి పై వెళ్లిన కందిమల్ల విజయలక్ష్మి కి పాఠశాల ఆవరణలో బుధవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య, ఉపాధ్యాయులు ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు బాదం బిక్షపతి ,సరిత ,సుధాకర్ రెడ్డి ,పుష్పలత, మాధవి ,ఊర్మిళ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొ న్నారు.

ఘనంగా ఉట్ల కార్యక్రమం

నవతెలంగాణ-నాంపల్లి

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా బుధవారం నాంపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో బోనాలు పెద్ద ఎత్తున తీసి ముత్యాలమ్మకు నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, పూల వెంకటయ్య, శివారెడ్డి, నాంపల్లి చంద్రమౌళి, గాలెంక గురుపాదం, నాంపల్లి నారయ్య, ఈదశేఖర్, ఎదుల్ల రాములు, గాదపాక రమేష్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● పశు వైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-మునగాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశం పెట్టిన మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మోతె పశు వైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం మండ పరిషత్ కార్యాలయంలో మునగాల, నడిగూడెం, మోతె మండలాల మహిళలకు పాడి గేదెల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి గేదెల పెంపకం కోసం ప్రభుత్వం మహిళలకు రుణసౌకర్యం కల్పిస్తుందన్నారు. 'మహిళా శక్తి'లో భాగంగా ఒక గేద ఉన్న మహిళకు అదనంగా ఇంకొక గేదెను అందిస్తే అదనపు ఆదాయం వస్తుందన్నారు. ఆ ఉద్దేశ్యంతో శ్రీనిధి నుండి రూ.93,270 రుణం లభిస్తుందన్నారు. తీసుకున్న రుణం 48 నెలల్లో నెలకు రూ.2,548 తిరిగి శ్రీనిధికి చెల్లించాలని చెప్పారు. ఆ రుణంతో మేలైన గేదలను కొనుగోలు చేసి ఆ గేదలకు ఆరోగ్యపరంగా వచ్చు సమస్యలు పాడిగేదల సంరక్షణ కోసం ఖర్చు చేయాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునగాల, నడిగూడెం పశువైద్యాధికారులు మమత, అఖిల, ఎపిఎం నగేష్, శ్రీనిధి అస్సిస్టెంట్ మేనేజర్ నాగమణి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్త వహించాలి

● జెడ్పి సీఈవో అప్పారావు

నవతెలంగాణ-చివ్వెంల

గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జెడ్పి సీఈఓ అప్పారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి కే జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో శానిటేషన్, డెంగ్యూ జ్వరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పరిసరాలు పరిశుభ్రత, చెత్త సేకరణ మురికి కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మొక్కల పెంపకం, సంపద వనాలు, ఇంకుడు గుంతలు, విషయాలపై పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, ఉపాధి హామీ సిబ్బందికి, తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్, ఎంపీ ఓ దయాకర్, జిల్లా ఎస్ బి ఎం కన్సల్టెంట్ నరేందర్ రెడ్డి, ఏపీవో నాగయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని ఆపాలి

నవతెలంగాణ -చండూరు

స్థానిక మున్సిపల్ కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మాణం చేపడుతున్నా ట్యాంక్ నిర్మాణాన్ని ఆపాలి అని బీజేపీ యువ మొర్చా ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్ మణికర్ణన్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పేర్ల గణేష్ మాట్లాడుతూ అధికారులకు నాయకులకు ఎలాంటి నిర్మాణం చేపట్టాలి అని ప్రభుత్వ పాఠశాల ముందుగా గుర్తు వస్తుంది అని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టడం వల్ల విద్యార్థులకు,చండూరు యువతకి క్రీడలు ఆడుకోవడానికి గ్రౌండ్ సౌకర్యం ఉండదు అని అన్నారు ఎలాంటి క్రీడ పోటీలు నిర్వహించలని అనుకున్నా కూడా చండూరు మునిసిపాలిటీ లోని ప్రభుత్వ పాఠశాలలో తప్ప గ్రౌండ్ సౌకర్యం ఎక్కడ లేదు అని అన్నారు కావున తక్షణమే ట్యాంక్ నిర్మాణాన్ని వేరే చోట నిర్మాణం చేపట్టాలి అని డిమాండ్ చేసారు లేనిచో బీజేవైయం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు సిరాసవాడ నాగరాజు, వంశి, ఆకాశ్ , తిరుమలేశ్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన బత్తెం రాములు బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా.. వారి కుటుంబానికి తాజా మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ రూ.5 వేల ఆర్థిక సాయం అందచేసి మనో ధైర్యాన్ని కలిగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బుడిగే రేణుక పెంటయ్య గౌడ్‌ను అభినందించారు.

సామాజిక సేవా కార్యక్రమాలు హర్షనీయం

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసిన ఎన్ఆర్ఐ

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భువనగిరి పట్టణానికి చెందిన ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐ) జిల్లెల వెంకటరెడ్డి, డొగిపర్తి శ్రీహరిలు బుధవారం ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అందరికీ సుమారుగా 200 ప్లేట్లు, గ్లాసులు పంపినీ చేసారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రమేశ్ మాట్లాడుతూ ప్రవాస భారతీయులు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మిత్రుడు బేగంపేట పాఠశాల ఉపాధ్యాయుడు ప్రదీప్ కన్నా కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రదీప్ కన్నా మాట్లాడుతూ సేవా కార్యక్రమాల కొరకు ఎన్నారైలను సమన్వయ పరుస్తున్న గుండ శ్రవన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్ పర్సన్ చిక్క రమాదేవి ఉపాధ్యాయులు పి సత్యానంద్, డి.గణేష్, గౌటే బాలరాజు, వియలక్ష్మి, వి.ప్రభ, రమాదేవి,హేమలతలు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన యాల్ల ప్రసాద్ కుమారుడు, నూతలపాటి నారాయణ కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

స్వచ్ఛమైన సైన్స్ పట్ల విద్యార్థుల్లో ఆసక్తి కలిగించేందుకే వీవీఎం

జిల్లా విద్యాధికారి అశోక్



నవతెలంగాణ-సూర్యాపేట

స్వచ్ఛమైన సైన్స్ పట్ల విద్యార్థుల్లో ఆసక్తి కలిగించేందుకే (విద్యార్థి విజ్ఞాన్ మంథన్)వివిఎం కృషి చేస్తుందని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు.బుధవారం స్థానిక డీఈవో కార్యాలయంలో విద్యార్థి విజ్ఞాన్ మంథన్ కరపత్రాలను విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థి విజ్ఞాన్ మంథన్(వివిఎం) అనేది విజ్ఞాన భారతి(విభా) చొరవతో, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్సీఈఆర్టి) సహకారంతో, విద్యా మంత్రిత్వ శాఖ, ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఒక సంస్థ అని వివరించారు. భారతదేశం ,నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియంలు (ఎన్సిఎస్ఎం), భారత ప్రభుత్వం సాంస్కృతిక మంత్రిత్వ శాఖ క్రింద ఒక స్వయం ప్రతిపత్త సంఘమని అన్నారు. వీవీఎం అనేది 6 నుండి 9 వరకు ఉన్న పాఠశాల విద్యార్థులలో సైన్స్‌ను ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ఒక జాతీయ కార్యక్రమం అన్నారు.శాస్త్రీయ ఆలోచన కలిగిన విద్యార్థులను గుర్తించేందుకు పోటీ పరీక్షలను నిర్వహించడం, వర్క్‌షాప్‌లు ఇతర ఈవెంట్‌ల ద్వారా విద్యార్థులకు శిక్షణను అందించడం, సైన్స్ రంగంలో తమ విద్యను ముందుకు తీసుకెళ్లేందుకు విద్యార్థులను సిద్ధం చేయడానికి మార్గదర్శకులను అందించడం జరుగుతుందని వివరించారు జిల్లా కోఆర్డినేటర్ మారం పవిత్ర దేశంలోని వివిధ ఆర్ అండ్ డి సంస్థలకు విజేతల కోసం ఎక్స్‌పోజర్ సందర్శనలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 29 ,30తేదీల్లో మొదటి స్థాయిలో పరీక్ష ఆన్‌లైన్ లో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. నవంబర్ 10న ఫలితాలు విడుదల చేసి అందులో ప్రతిభ చూపిన వారిని నవంబర్ 26 నవంబర్ లేదా డిసెంబర్ 03, 10,17 నిర్వహించే రాష్ట్ర స్థాయి పరీక్షలకు ఎంపిక చేస్తారని తెలిపారు. వ్యక్తిగతంగా లేదా పాఠశాల ద్వారా నమోదు చేసుకునే విద్యార్థులు రూ. 200 చెల్లించాలని, రాష్ట్ర స్థాయి శిబిరం(ఎసెల్సి): ఒకటి లేదా రెండు రోజుల రాష్ట్ర స్థాయి శిబిరంలో పాల్గొనేందుకు ప్రతి రాష్ట్రం నుండి ప్రతి తరగతి నుండి టాప్ 20 ర్యాంకర్‌లు గుర్తించబడతారని పేర్కొన్నారు.

ద్రవరూప జీవఎరువుల వాడకంపై క్షేత్రస్థాయి పరిశీలన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలోని ఒగ్గు నాగయ్య వరి క్షేత్రంలో ద్రవరూప జీవఎరువుల వాడకంపై బుధవారం కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ కిరణ్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. అందులో భాగంగా ద్రవరూప జీవన ఎరువులు అయిన అజోస్పరిల్లం, పాస్ఫో బ్యాక్టీరియా, పొటాషియం బ్యాక్టీరియా ప్రతి ఒక్కటి అర లీటరు ఎకరానికి అందించారు. వీటిని వాడకం ద్వారా రసాయన ఎరువులపై పెట్టే ఖర్చు 25శాతం తగ్గించవచ్చని తెలిపారు. ఎకరం పొలానికి జీవన ఎరువును అర లీటరు తీసుకొని 10 లీటర్ల నీటితో కలిపి 200 కిలోల పశువుల ఎరువు లేదా వర్మి కంపోస్ట్ లేదా ఏదైనా సేంద్రియ ఎరువుతో కలిపి దమ్ము చేసి నాటు వేసే ముందు లేదా నెలరోజుల్లోపు వాడుకున్నట్లయితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. భూమిలో గడ్డ కట్టిన ఎరువులను ఈ ద్రవ రూప జీవనరులు కరిగించి మొక్కలకు అందజేస్తాయని, దీని ద్వారా పంట యొక్క దిగుబడి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డి ఆదర్శ్ వరిలో చీడపీడల యజమాని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఒగ్గు నాగయ్య, చిత్రం యాకోబు, మేడి రాజు, బిచ్చం, వ్యవసాయ డిగ్రీ విద్యార్థులు విక్రమ్, హేమంత్, పవన్ సాయి, భార్గవ్, దినేష్, సాయి, క్షేత్ర సహాయకుడు జి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాపై రైతుల్లో ఆందోళన

నవతెలంగాణ-మోటకొండూర్

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధును కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు భరోసా గా పేరు మార్చి ప్రతి ఎకరాకు సంవత్సరానికి 15000 రూపాయలను రైతు లకు అందిస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అధికారంలో కి వచ్చి తొమ్మిదవ నెల గడుస్తున్న రైతు భరోసా డబ్బులు రైతులకు అందట్లేవు. దీనితో కౌలు రైతులకు, రైతు కూలీలకు కు సంవత్సరానికి అకౌంట్లలో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందని హామీ ఇచ్చింది. వీటిలో ఒక్కటి కూడా ఇప్పుడు అమలు కావడం లేదు. గెలిచిన తర్వాత మొదటి సాగుబడి సమయానికి రైతుల ఖాతాలలో కేసీఆర్ ప్రారంభించిన రైతు బంధు మాత్రమే జామచేసింది. జూన్ మొదటి వారంలో ఇవ్వాల్సిన రైతు బంధు డబ్బులను కూడా ఆగస్టు చివరి వారం వరకు కూడా రైతుల ఖాతాలలో జామచేయలేదు ప్రస్తుత ప్రభుత్వం. మొదటి విడతలో సరైన సమయంలో రైతు బంధు అందక సరైన పెట్టుబడి లేక సాగు జరగక పోవడంతో దిగుబడి దయనీయంగా మారింది. రెండవ విడత లో అయినా సరైన సమయంలో ఇస్తుందని ఆశిస్తే అసలు ఇవ్వకుండానే రైతులను ప్రభుత్వం మోసం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా సాగు విపరీతంగా తగ్గిపోయింది. రైతు భరోసా డబ్బులను రుణ మాఫీ పేరుతో రైతులను మోసం చేస్తోందని మేదావులు చెప్తున్నారు. రైతు భరోసా పూర్తి స్థాయిలో చేయాలంటే సంవత్సరానికి పదిహేను వేల కోట్ల రూపాయలు అవసరం. అదే పదిహేను వేల రూపాయలను రుణమాఫీ పేరుతో ప్రభుత్వం రైతులను అన్యాయం చేస్తుంది. అధికారంలోకి వచ్చే వరకు రైతులను అబద్ధపు హామీలతో నమ్మించి తీరా అధికారంలోకి రాగానే రైతులను నట్టేట ముంచిందంటున్నారు. కౌలు రైతులు, రైతు కూలీలు తమకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. రైతు భరోసా అందక సరైన కరెంట్ అందక, పంటకు కావాల్సిన నీరు అందక రైతు ఇబ్బందుల పాలవుతున్నారు. రైతు భరోసా డబ్బులను వెంటనే విడుదల చేసి తరువాత విడుతలోనైన సరైన సమయం లో రైతుల ఖాతాలో నిధులు జమ చేసి సాగుబడి కి సహకరించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మెన్ శ్రీధర్‌ను వెంటనే అరెస్టు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా శ్రీ చైతన్య స్కూల్స్‌ను నిర్వహిస్తూ, రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మెన్ శ్రీధర్‌ను వెంటనే అరెస్టు చేయాలని పీడీఎస్‌యూ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట శ్రీ చైతన్య స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మెన్ శ్రీధర్ అక్రమంగా విద్యా సంస్థలను నడుపుతున్నాడన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో అనుమతులు లేకుండా పాఠశాలలు నడుపుతూ విద్యార్థులను మోసం చేస్తున్నారన్నారు. అడ్మిషన్ ఫీజు మాత్రమే కాకుండా రవాణాపు, బుక్స్ , డ్రెస్ ల పేరుతో ఎక్స్ట్రా ఫీజులు వసూలు చేస్తూ ఫీజుల దందాను చేస్తున్నారన్నారు. విద్యాశాఖ అధికారులకు అనేకసార్లు ఫిర్యాదులు చేసిన ఫలితం లేదన్నారు. ఖమ్మం నగరంలో అనేకమంది విద్యార్థులు శ్రీచైతన్య పాఠశాలల్లో చదివి, వారు పెట్టే ఒత్తిడి తట్టుకోలేక అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను మోసం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సిబిఐ, ఈడి, ఏసీబీ లాంటి దర్యాప్తు సంస్థలతో విచారణ చేపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, నాయకులు, అభి, గోపి, మహేష్, నవీన్,పవన్, వినయ్, ప్రవీణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తి ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించాలి

●డీఆర్డీఓ పీడీ అప్పారావు

నవతెలంగాణ-చివ్వెంల

మహిళ శక్తి కార్యక్రమాలపై పూర్తి అవగాహనతో నాణ్యతతో పేదల భాగస్వామ్యంతో ఇన్నోవేటివ్ యూనిట్స్ ఏర్పాటు చేయాలని డిఆర్డిఓ పిడి అప్పారావు పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా సెర్ప్ శాఖకు సంబంధించిన అవగాహన, ప్రగతి సమీక్ష సమావేశం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా అప్పారావు హాజరై మాట్లాడారు. నూతన బైలా చట్టాలపై వీవోలకు అవగాహన కల్పించారు. సెర్ప్ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా శక్తి, డైలీ కార్యక్రమాల మీద ప్రగతి సమీక్ష చేశారు. స్వయం సహాయక సంఘంలో లేని పేద నిరుపేద మహిళలను తిరిగి సంఘాలల్లో చేరుస్తూ నూతన సంఘాలను బలోపేతం చేయాలని ఆదేశించారు. బ్యాంక్ లింకేజ్ 2024 సంవత్సరానికి ఈ డిసెంబర్ వరకు పూర్తి లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఎన్పిఏ 1శాతంకి దిగువనకు నెల రోజుల్లోపు తీసుకొని రావాలని అన్నారు. సీసీ లు నెలలో ప్రతి రోజూ గ్రామ సమావేశాలకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు. సిబ్బంది మండల స్థాయిలో సమన్వయంతో కలిసి పని చేయాలని,ఏటువంటి క్రమశిక్షణ రాహిత్యాన్ని సహించబోమని, అటువంటి వారికి శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం, ఏపీఎం లు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.